Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 63 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 03-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

# ఈసారి తెలంగాణ బడ్జెట్ 3 లక్షల కోట్లు..!!

**హైదరాబాద్ :** ఒకవైపు భారీ రాబడుల ఆశలు.. ఇంకోవైపు ఆదాయ లోటుతో వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ను అంచనా వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తలమూనకలవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనుకున్నంత మేర ఆదాయం రాకపోవడంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనాలపై తర్జనభర్జన పడుతున్నది. మొదటి ఏడాదిలోనే వివిధ రూపాల్లో రావాల్సిన ఆదాయం ఖజనాకు చేరకపోవడంతో ఈసారి బడ్జెట్ ఎంత ఉంటుంది? ఎక్కడెక్కడ కేటాయింపులు పెంచాలి? రాబడులకు ఉన్న అవకాశాలు ఏమిటనే దానిపై ఆర్థిక శాఖ దృష్టి సారించింది. మార్చి మూడో వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2024-25లో రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్ను పెట్టగా.. ఈసారి రూ.3 లక్షల కోట్ల పైనే అంచనాలు రూపొందించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తున్నది.

2



- ఒకవైపు రాబడుల ఆశలు.. ఇంకోవైపు ఆదాయ లోటు
- వచ్చే ఆర్థిక సవంత్సర బడ్జెట్ అంచనాలపై ఆర్థిక శాఖ కసరత్తు
- అన్ని శాఖలతో ప్రీ బడ్జెట్ మీటింగ్స్ పూర్తి
- మార్చి మూడో వారం నుంచి బడ్జెట్ సమావేశాలు!

# పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో బహిరంగ సభ నిర్వహించి, కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు అండగా నిలువడం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, ఉద్యోగ నియామకాలు తన ప్రభుత్వం చేస్తున్న కీలక కార్యక్రమాలని ప్రకటించారు. కిషన్ రెడ్డిని తీవ్రంగా ఖండించి, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర అభివృద్ధికి నిధులు కోరారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేకపోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి బహిరంగ సభలో పాల్గొన్న సీఎం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు చేశారు. తాను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా...

తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ" అని రేవంత్ వెల్లడించారు. 22 వేల కోట్ల రుణమాఫీ.. 25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శిచారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కేసీఆర్ హయాంలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం! స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి

మిగతా 2లో



# ప్రతి భారతీయుడి శ్రేయస్సు కోసం సోమనాథ ఆలయంలో మోదీ ప్రత్యేక పూజలు!

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన గుజరాత్ పర్యటనలో భాగంగా పవిత్రమైన సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిర్ జాతీయ ఉద్యానవనాన్ని సందర్శించారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా జరిగే జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఈ పర్యటనలో వంటారా జంతు సంరక్షణ కేంద్రాన్ని కూడా ఆయన సందర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆదివారం గుజరాత్లోని గిర్ సోమనాథ్ జిల్లాలోని పవిత్ర సోమనాథ్ ఆలయంలోని సందర్శించి, పత్యేక పూజలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన గుజరాత్లోని గిర్ సోమనాథ్ జిల్లాలోని పవిత్ర సోమనాథ్ ఆలయంలోని సందర్శించి, పత్యేక పూజలు చేశారు. జామ్నగర్ జిల్లాలోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం అయిన వంటారాను సందర్శించిన తర్వాత, ప్రభాస్ పటాన్లో ఉన్న 12 జ్యోతిర్లింగాలలో మొదటిదైన శివాలయాన్ని సందర్శించి ప్రార్థనలు చేశారు. జామ్నగర్ జిల్లాలోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం అయిన వంటారాను సందర్శించిన తర్వాత, ప్రభాస్ పటాన్లో ఉన్న 12 జ్యోతిర్లింగాలలో మొదటిదైన శివాలయాన్ని సందర్శించి ప్రార్థనలు చేశారు. కొన్ని రోజుల క్రితం, ప్రయాగ్రాజ్లో జరిగే మహా కుంభమేళాలో పాల్గొన్న తర్వాత, 12 జ్యోతిర్లింగాలలో మొదటిదైన సోమనాథ్కు వెళ్లి, ప్రతి భారతీయుడి శ్రేయస్సు కోసం ఆశీర్వాదం తీసుకుంటానని ప్రధానమంత్రి ప్రకటించారు. అందులో భాగంగానే ఆదివారం ఆయన సోమనాథ్ మందిర్లో ప్రార్థనలు చేశారు. కొన్ని రోజుల క్రితం, ప్రయాగ్రాజ్లో జరిగే

మిగతా 2లో



2లో

## ఒక వర్గం కోసం టెన్త్ పరీక్షల టైమ్ టేబుల్ మార్చుతారా?: బండి సంజయ్

## కేంద్ర మంత్రి రక్షా ఖడ్సే కూతురికి తప్పని పోకిరీ వేధింపులు



2లో



2లో

## రెండు బస్సులు ఢీ: 37 మంది మృతి

- బొలీవియాలోని పాటోసీలో ఘటన
- మరో 39 మందికి గాయాలు
- అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్న పోలీసులు

## దిగువ కోర్టుల తీర్పులపై మరోసారి సుప్రీం కోర్టు అసంతృప్తి



2లో



2లో

## సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారు: హరీష్ రావు

# ఈసారి తెలంగాణ బడ్జెట 3 లక్షల కోట్లు..!!

ఐదారోజుల్లో సవరించే అంచనాలపై స్పష్టత రానుంది. దీంతో దానికి అనుగునంగా బడ్జెట్కు రాష్ట్ర ఆర్థిక శాఖ తుదిరూపు ఇవ్వనుంది. అప్పులు, ఆదాయం అంతగా లేకుండా ఉన్న ఏపీ రూ.3.22 లక్షల కోట్ల భారీ బడ్జెట్ను పెట్టింది. దీంతో హైదరాబాద్ లాంటి భారీ ఆదాయం వచ్చే రాజధాని ఉండి.. భారీగా ఇన్కం జనరేట్ అయ్యే అవకాశాలు ఉన్న తెలంగాణ బడ్జెట్ కచ్చితంగా రూ.3 లక్షల కోట్లు దాటుతుందని సెక్రటేరియేట్ వర్గాలు చెప్తున్నాయి. ఇప్పటికే దాదాపు అన్ని శాఖలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రీబడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. ఏయే శాఖలో ఎలాంటి పథకాలు ఉన్నాయి ? నిధులు ఎంత అవసరం పడుతాయి? ఇతరత్రా వంటి వాటిపై క్లారిటీకి వచ్చారు. కేంద్రం బడ్జెట్లోనూ తెలంగాణకు అంతగా నిధులు ఇవ్వలేదు. కేవలం పన్నుల వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే సర్దుబాటు లేదు. కేంద్రం కూడా ఈసారి బడ్జెట్ ను గతం కంటే రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే పెంచింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్ ఎంత ఉంటుందా అనే ఆసక్తి నెలకొన్నది.

**తప్పిన అంచనాలు.. కేంద్రం నుంచి అరకొరగానే నిధులు**

రాష్ట్ర ఆదాయం అంచనాల మేరకు రాలేదు. కనీసం రూ.45 వేల కోట్ల నుంచి రూ.50 వేల కోట్లు తనున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2.74 లక్షల కోట్ల రాబడి అంచనా వేసింది. అయితే 10 నెలల్లో అంచనాలు వేసిన దాంట్లో 66.57 శాతం అంటే రూ.1.82 లక్షల కోట్లు మాత్రమే వచ్చింది. మిగిలిన రెండు నెలల్లో ఇంకో 15 శాతం వచ్చినా దాదాపు 20 శాతం భారీ లోటు ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. 2024-25కు సంబంధించి దాదాపు రూ.13 వేల కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల నుంచి రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు వచ్చింది రూ.6 వేల కోట్లు కూడా లేదని అధికారులు చెబుతున్నారు. కొన్నేండ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పన్ను వాటాలు, ఇవ్వాల్సిన గ్రాంట్ఇన్ ఎయిడ్లు ఆశించిన మేర రావడం లేదు.

గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద రూ.21,636 కోట్లకు గాను రూ.5,176 కోట్లు మాత్రమే వచ్చింది. నాన్ టాక్స్ రెవెన్యూ కూడా రూ.35 వేల కోట్లకు రూ.5,866 కోట్లు వచ్చింది. ఈ రెండింటిలోనే ప్రభుత్వ ఖజనాకు రూ.46 వేల కోట్ల మేర లోటు ఏర్పడుతున్నది. అందులో భాగంగానే నాన్ టాక్స్ రెవెన్యూ పెంచుకునేందుకు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేసింది.

# పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు: సీఎం రేవంత్ రెడ్డి

అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు.మహిళలపై పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు.. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారని, 10 ఏళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు. పదేళ్ల పాటు ఫామ్ హౌస్ లో పడుకుని.. కేసీఆర్ పదేళ్ల పాటు ఫామ్ హౌస్లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని, వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా? పదేళ్లలో పాలమూరు ప్రాజెక్ట్ను ఎందుకు పూర్తి చేయలేదు? బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయిందని, ఈ పాపం కేసీఆర్ది కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. ఆంధ్రావాళ్ల రాయలసీమకు నీళ్ల తరలించుకుపోతుంటే గుడ్లప్పగించుకుంటు కేసీఆర్ చూడలేదా? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు? అని మాజీ సీఎం కేసీఆర్పై విమర్శల వర్షం కురిపించారు సీఎం రేవంత్. పాలమూరు రుణం తీర్చుకుంటా.. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యానని సీఎం రేవంత్ అన్నారు. పాలమూరును పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా? అని ప్రశ్నించారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేసీఆర్ చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి, నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు అని సీఎం అన్నారు. కిషన్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు!

మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. 12 ఏళ్ల మోదీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారని ఎద్దేవా చేశారు.

సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని సీఎం అన్నారు. కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు, హైదరాబాద్ కు కేంద్ర మంత్రి వచ్చి సమీక్ష చేస్తే కిషన్ రెడ్డి ఎందుకు హాజరుకాలేదు? ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి వస్తే గల్లీలో ఉన్న నువ్వు ఎందుకు సమీక్షకు రావు? కిషన్ రెడ్డి దుర్బుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసు అని సీఎం రేవంత్ విమర్శించారు.

అందరం కలిసి కేంద్రాన్ని అడుగుదాం.. రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని సీఎం రేవంత్ కోరారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లారు, కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లారు, సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది, మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు? కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు? తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడని సీఎం విమర్శించారు. తన మిత్రుడు కేసీఆర్కు అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడని అన్నారు.

# ఒక వర్గం కోసం టెన్త్ పరీక్షల టైమ్ టేబుల్ మార్చుతారా?: బండి సంజయ్

**- టెన్త్ ఫ్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకూ నిర్వహించాలని నిర్ణయం - రంజాన్ కోసం ఇష్టం వచ్చినట్లుగా టెన్త్ పరీక్షల టైమ్ టేబుల్ మారుస్తారా అని నిలదీసిన బండి సంజయ్ - పరీక్షా టైంటేబుల్ మార్చాలని డిమాండ్**

ఒక వర్గం కోసం పదో తరగతి పరీక్షల టైమ్ టేబుల్ మారుస్తారా అంటూ బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ఈ నెల 6 నుంచి నిర్వహించే పదవ తరగతి ఫ్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకూ నిర్వహించాలని తెలంగాణలో రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.రంజాన్ కోసం ఇష్టమొచ్చినట్లుగా పదో తరగతి పరీక్షల టైమ్ టేబుల్ మారుస్తారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక వర్గం వారి కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులు సహా ప్రతి ఒక్కరూ భోజనం చేస్తారని, అదే సమయానికి పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తర్వాత విధులనుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందని అన్నారు. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయని తెలిపారు. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైంటేబుల్ను మార్చాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# కేంద్ర మంత్రి రక్షా ఖడ్సే కూతురికి తప్పని పోకిరీ వేధింపులు

**ముంబై:** కేంద్ర యువజన వ్యవహారాల సహాయ మంత్రి రక్షా ఖడ్సే జల్గావ్ జిల్లాలోని ముక్తాయ్నగర్లో శివరాత్రి సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో కొందరు పోకిరీ యువకులు తన కుమార్తెను వేధించారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆమె ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు చేసేప్పుడు ఆమె వెంట చాలామంది పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఆమె వెంట ఉన్నారు. 'మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం కొథాలీలో సంత్ ముక్తాయ్ యాత్ర నిర్వహిస్తుంటారు. మొన్న నా కూతురు స్నేహితులతో కలిసి ఆ యాత్రకు వెళ్తానని కోరడంతో సెక్యూరిటీ సాయంతో అక్కడక పంపించాను. ఈ సందర్భంగా ఆమెను కొందరు పోకిరీ యువకులు వెంబడించి వేధించారు.అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారు. గుజరాత్ పర్యటన నుంచి రాగానే నా కూతురు ఈ విషయం చెప్పింది. ఓ ఎంపీ లేదా కేంద్ర మంత్రి కుమార్తెకే ఈ దుస్థితి అంటే%ూ%సాధారణ మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను న్యాయం కోసం ఓ తల్లిగానే పోలీస్ స్టేషనుకు వచ్చాను. ఎంపీగానో, కేంద్ర మంత్రిగానో కాదు' అని పోలీస్ స్టేషన్ బయట ఆమె విలేకరులకు తెలిపారు.రక్షా ఖడ్సే మామ, మాజీ మంత్రి ఏక్నాథ్ ఖడ్సే ఇదే అంశంపై మాట్లాడుతూ ' ఈ పోకిరీ యువకులపై గతంలోనూ పోలీసులకు ఫిర్యాదులు అందాయి.దవారు కరుడుగట్టిన నేరస్థులు. మహారాష్ట్రలో మహిళలపై నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి. నేరస్థులు పోలీసులకు భయపడ్డం లేదు. బాధిత యువతులు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. వారి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెల పేర్లు బయటకు రాకూడదని భావిస్తున్నారు. మాకు ప్రత్యామ్నాయం లేకనే ఫిర్యాదు చేశాము' అన్నారు. 'పోలీస్ స్టేషన్కు వెళితే రెండు గంటలు మమ్మల్ని కూర్చోబెట్టారు. అమ్మాయి విషయం కావడంతో పునరాలోచించుకోమని పోలీసులు కోరారు. ఆ పోకిరి యువకులు పోలీసులపైనా దాడి చేసిన సందర్భాలున్నాయి. వాళ్లు ఎంతకు తెగిస్తారో ఊహించుకోవచ్చు. వాళ్లకు రాజకీయ నాయకుల అండ పుష్కలంగా ఉంది. ఈ విషయాన్ని డీఎస్పీ, ఐజితోనూ మాట్లాడాను' అని రక్షా ఖడ్సే తెలిపారు. ముక్తాయ్నగర్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ కుషానత్ పింగ్డే మాట్లాడుతూ నిందితులు అనేక మంది యువతులతో అల్లరిచిల్లరగానే వ్యవహరిస్తున్నారు. అంతేకాక ఆ అమ్మాయిల బాడీగార్డ్లు కలుగజేసుకుంటే వారితోనూ పెట్టుకుంటున్నారు. ఈ కేసులోని ఏడుగురి నిందితుల పేర్లను ఆయన వివరించారు. వారిలో ఒకరిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో రాజకీయ వొత్తిడి ఏదీ లేదన్నారు. ఈ కేసులో నిందితులపై అత్యాచారం, పోస్కో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువతుల వీడియోలు తీసినందుకు వారి మీద ఐటి చట్టం కింద కూడా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. రక్షా ఖడ్సే మూడు సార్లు రావర్ స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. మహారాష్ట్ర అంతటా మహిళలపై నేరాలు పెరిగిపోయాయని, నేరస్థులకు చట్టం అంటే భయంలేకుండా పోయిందని అన్నారు. ఇదిలావుండగా మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ ఈ ఘటనపై ప్రతిస్పందిస్తూ 'ముఖ్యమంత్రి పదవి నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ దిగిపోవాలి. అంతేకాక దీనికంతటికీ బిజెపి నేతృత్వం వహిస్తున్న మహాయుతి సంకీర్ణమే కారణం. మహారాష్ట్రలో శాంతిభద్రతలు తీవ్రంగా దెబ్బతిన్నాయి' అన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ 'నిందితులు ఓ పార్టీకి చెందిన కార్యకర్తలు. అందులో కొందర్ని పోలీసులు అరెస్టు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మిగతావారిని కూడా త్వరలో పట్టుకుంటాం. ఎవరినీ వదిలిపెట్టేది లేదు' అన్నారు. కాగా ఈ ఘటన పూణే అత్యాచారం కేసు నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. గత మంగళవారం పూణే నగరంలో పార్కింగ్ చేసిన ఖాళీ వాహనంలో ఓ 26 ఏళ్ల మహిళ అత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే. విస్తృత గాలింపు తర్వాత నిందితుడు దత్తాత్రేయ రాందాస్ గడేను పొలంలో పట్టుకున్నారు. దానికంటే ముందు ఓ దోపిడి కేసులో కూడా అతడు అరెస్టయ్యాడు. కానీ 2019 నుంచి బెయిల్పై బయట ఉన్నాడు. అతడిపై అనేక దొంగతనం కేసులున్నాయి.

# దిగువ కోర్టుల తీర్పులపై మరోసారి సుప్రీం కోర్టు అసంతృప్తి

**న్యూఢిల్లీ :** హైకోర్టుల తీరుపై సర్వోన్నత న్యాయస్థానం మరొకసారి అసహనం వ్యక్తం చేసింది. తాము ఎన్ని సార్లు చెబుతున్నా కోర్టులు అధికార పరిధిని దాటుతున్నాయని, ఇది సరైన విధానం కాదని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఒక కేసులో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

ఈ కేసులో ప్రతివాదిని కోర్టు విడుదల చేసిన తరువాత ఆ విషయం తెలిసీ హైకోర్టు అతని పెండింగ్ బెయిల్ దరఖాస్తుపై విచారణ జరిపిందని, ఒకసారి వ్యక్తి విడుదలైన తరువాత బెయిల్ దరఖాస్తుకు విలువ లేదని సుప్రీం కోర్టు పేర్కొన్నది. దానిని కొట్టివేయాలని, కోర్టు జోక్యం చేసుకుని అందులో తప్పొప్పులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయకూడదని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సంజయ్ కరోల్, మన్మోహన్తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

# ప్రతి భారతీయుడి శ్రేయస్సు కోసం సోమనాథ ఆలయంలో మోదీ ప్రత్యేక పూజలు!



మహా కుంభమేళాలో పాల్గొన్న తర్వాత, 12 జ్యోతిర్లింగాలలో మొదటిదైన సోమనాథ్కు వెళ్లి, ప్రతి భారతీయుడి శ్రేయస్సు కోసం ఆశీర్వాదం తీసుకుంటానని ప్రధానమంత్రి ప్రకటించారు. అందులో భాగంగానే ఆదివారం ఆయన సోమనాథ్ మందిర్లో ప్రార్థనలు చేశారు.

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాసన్లో జరిగే జాతీయ వన్యప్రాణుల బోర్డు (ఎన్బిడబ్ల్యుఎల్) సమావేశానికి ప్రధాని సింహ సఫారీకి వెళ్లి అధ్యక్షత వహిస్తారని అధికారులు తెలిపారు.ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాసన్లో జరిగే జాతీయ వన్యప్రాణుల బోర్డు (ఎన్బిడబ్ల్యుఎల్) సమావేశానికి ప్రధాని సింహ సఫారీకి వెళ్లి అధ్యక్షత వహిస్తారని అధికారులు తెలిపారు.

ఆలయ సందర్శన తర్వాత, మోడీ పొరుగున ఉన్న జునాగఢ్ జిల్లాలో ఉన్న ఆసియా సింహాలకు ఏకైక నివాసంగా ఉన్న గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయం అయిన సాసన్కు బయలుదేరారు. ఆలయ సందర్శన తర్వాత, మోడీ పొరుగున ఉన్న జునాగఢ్ జిల్లాలో ఉన్న ఆసియా సింహాలకు ఏకైక నివాసంగా ఉన్న గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయం అయిన సాసన్కు బయలుదేరారు.

# రెండు బస్సులు ఢీ: 37 మంది మృతి

**సుక్రీ:** బొలీవియాలో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బస్సులు ఢీకొనడంతో ఒక వాహనం లోయలో పడిపోవడంతో 37 మంది చనిపోగా 39 మంది గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. లోయలో నుంచి మృతదేహాలను బయటకు తీసిన కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.బొలీవియాలోని పొటోసీ ప్రాంతంలో రెండు బస్సులు ఢీకొన్న ఘోర ప్రమాదంలో 37 మంది మరణించారు. ఈ దుర్ఘటనలో 39 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఉయుని, కొల్చాని రహదారిపై ప్రయాణిస్తున్న రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు వెల్లడించారు. ప్రమాద తీవ్రతకు ఒక బస్సు లోయలోకి దూసుకెళ్లింది.

సమాచారం అందిన వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారు: హరీష్ రావు

**హైదరాబాద్:** సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టవా?అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. సిఎంకు హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారని డిమాండ్ చేశారు. దళారులకు తక్కువ ధరకే విక్రయించాల్సిన దుస్థితి రైతులకు తెచ్చారని మండిపడ్డారు. క్వింటాళ్లకు రూ. వెయ్యికి పైగానే నష్టాన్ని రైతులకు కలిగిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. మా పాలనలో నూనె పంటలకు ప్రోత్సాహం%ూ% మీ పాలనలో తిరోగమనం అని విమర్శించారు. ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు తెరవాలని హరీష్ రావు కోరారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే అయోడిన్ లోపం ఉన్నట్లే..!

మన శరీరానికి కావల్సిన అనేక పోషకాల్లో మినరల్స్ కూడా ఒకటి. వీటిల్లో చాలా ఉంటాయి. ఇక మినరల్స్లో అయోడిన్ కూడా ముఖ్యమైనదే. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. థైరాయిడ్ పనితీరుకు, ఇతర అవయవాలకు మనకు అయోడిన్ అవసరం అవుతుంది. అయోడిన్ లోపిస్తే మన శరీరం పలు సంకేతాలను, లక్షణాలను తెలియజేస్తుంది.

వాటిని గమనించడం ద్వారా మన శరీరంలో అయోడిన్ లోపం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఇక అయోడిన్ లోపం ఉంటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. మన శరీరంలో అయోడిన్ లోపిస్తే శరీరం చల్లగా మారుతుంది. అంతేకాదు వాతావరణం ఎంత వేడిగా ఉన్నప్పటికీ దుప్పటి కప్పుకోవాలన్నంత చలిగా అనిపిస్తుంది.

**శరీర ఉష్ణోగ్రత..** అయోడిన్ మన శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. ఇది లోపిస్తే శరీరం చలిని తట్టుకోలేదు. దీంతో కొందరికి వణికినట్లు కూడా అనిపిస్తుంది. ఈ లక్షణాలు కనిపిస్తుంటే అయోడిన్ లోపం ఉన్నట్లు గుర్తించాలి. మీ చర్మం తరచూ పొడిబారుతుందా, దురద పెడుతుందా.. ఎంత మాయిశ్చరైజర్ను అప్లై చేసినా ఫలితం ఉండడం లేదా.. అయితే మీకు అయోడిన్ లోపం ఉండి ఉంటుంది. అయోడిన్ లోపిస్తే చర్మం తేమను కోల్పోతుంది. దీంతో ఎంత మాయిశ్చరైజర్ను అప్లై చేసినా కూడా చర్మం పొడిగానే మారి దురద పెడుతుంది. ఈ లక్షణం కనిపించినా కూడా అయోడిన్ లోపం ఉన్నట్లు తెలుసుకోవాలి.

**అలసట, నీరసం..** కొందరు రాత్రంతా సరిగ్గానే నిద్రపోయినా ఉదయం నిద్ర లేవగానే తీవ్రంగా అలసిపోయినట్లు, నీరసం వచ్చినట్లు మారిపోతారు. అయితే ఇందుకు అయోడిన్ లోపం కారణం అని చెప్పవచ్చు. ఎందుకంటే అయోడిన్ మన శరీరంలో శక్తి స్థాయిలను నియంత్రిస్తుంది. మనకు శక్తిని అందించేందుకు అయోడిన్ అవసరం. అది లోపిస్తే శక్తి లేనట్లు అనిపిస్తుంది. కనుకనే ఉదయం నిద్ర లేచిన వెంటనే అలసట, నీరసం ఉంటాయి.

ఈ రెండు లక్షణాలు ఉంటే దాన్ని కూడా అయోడిన్ లోపంగా భావించాలి. అలాగే మీ మెడ లేదా గొంతు భాగంలో ఏదైనా కొవ్వు గడ్డలా వచ్చిందా..? అయితే ఇది అయోడిన్ లోపం వల్లనే అని గుర్తించాలి. మన శరీరంలో తగినంతగా అయోడిన్ లేకపోతే ఇలాంటి కొవ్వు గడ్డలు ఏర్పడుతుంటాయి. థైరాయిడ్ గ్రంథి మన శరీర మెటబాలిజంను నియంత్రించాలంటే అందుకు అయోడిన్ అవసరం అవుతుంది.

అయోడిన్ లోపిస్తే మెటబాలిజం సరిగ్గా ఉండదు. దీంతో గొంతు లేదా మెడపై కొవ్వు గడ్డలు ఏర్పడుతుంటాయి. ఈ లక్షణం కూడా అయోడిన్ లోపం ఉంటేనే కనిపిస్తుంది.

**ఏకాగ్రత, జ్ఞాపకశక్తి..** శరీరంలో అయోడిన్ లోపిస్తే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గిపోతాయి. ఏ పని మీద దృష్టి పెట్టలేకపోతుంటారు. పనిపై లేదా ఇతర విషయాలపై ధ్యాస ఉండదు. బద్ధకంగా ఉంటారు. మెదడు మొద్దుబారిపోయినట్లు అనిపిస్తుంది. చికాకుగా ఉంటుంది.

ఇక మహిళల్లో అయోడిన్ లోపం ఉంటే నెలసరి సరిగ్గా రాదు. లేదా పీరియడ్స్ టైముకు రావు. నెలసరిలోనూ కొందరికి తీవ్ర రక్త స్రావం అవుతుంది. కొందరికి మాటి మాటికీ రక్త స్రావం అవుతూనే ఉంటుంది. అలాగే అయోడిన్ లోపం జుట్టుపై కూడా ప్రభావాన్ని చూపిస్తుంది. దీంతో జుట్టు బలహీనంగా మారి పలుచబడుతుంది. జుట్టు రాలిపోతుంది. ఇలా అయోడిన్ లోపం ఉంటే పలు లక్షణాల ద్వారా దాన్ని గుర్తించవచ్చు. దీంతో డాక్టర్ను కలిసి చికిత్స తీసుకోవచ్చు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి



**సత్యమేవ జయతే హైదరాబాద్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి జయంతి సందర్భంగా శాసనసభ లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలి ప్రతిపక్ష నేత సి మధుసూదనాచారి, జగిత్యాల, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్, సంజీవ రెడ్డి మరియు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.

## నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సత్యమేవ జయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పోచపూర్ గ్రామ ఆప్తుడు కిష్టాగౌడ్ మాజీ ఎంపీటీసీ నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొని కిష్టగౌడ్ కు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శివారితో కాంగ్రెస్ పార్టీ వీరయ్య చారి. సాయిలు డీలర్. రాంరెడ్డి. సాయిలు. శ్యామ్ ముదిరాజ్ . బి రాజు.బాబు .తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్




**సత్యమేవ జయతేనారాయణఖేడ్** నారాయణాఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మున్సిపల్ కి చెందిన బక్షి రవీందర్ కూతురి వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శు భాకాంక్షలు తెలిపారు వారితో నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, వినోద్ పటేల్,శంకరం పేట్ టౌన్ యూత్ అధ్యక్షులు భాను గౌడ్, శంకరం పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జహంగీర్,సతీష్ షేట్కార్ కొండల్,తదితరులు కలరు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవ జయతేనారాయణఖేడ్** కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ గారి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మాజీ జడ్పీటిసిలు నరసింహారెడ్డి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పరామేష్,మండల కో ఆప్షన్ సభ్యులు గని నాయకులు సురేష్ గౌడ్ కూబ్ సంగారెడ్డి సాయిబాబా వెంకట్ రెడ్డి రాములు తదితరులు ఉన్నారు.



వికారాబాద్ మండలం సిద్దులూరు గ్రామం లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో మా శారద హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ముందుగా మా శారద హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్ రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంచారు. ఈ యొక్క క్యాంప్ కు విశేష స్పందన లభించింది సిద్దులూరు గ్రామం తో పాటు సమీప గ్రామాలు అయిన కోటాలాగూడ, పీరం పల్లి, పూలుసుమామిడి గ్రామాల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 248 మంది ఈ క్యాప్ లో తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులను తీసుకోవడం జరిగింది. గ్రామస్తులు బి గ్ టీవీ ఆధ్వర్యంలో మా శారద హాస్పిటల్ సౌజన్యంతో సిద్ధలూరు లో ఫ్రీ హెల్త్ మెగా క్యాంప్ ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు......

# గర్భములో శిశువు పిండ రూపంలో భగవంతుని ప్రార్థిస్తాడా? ఎలా

**సత్యమేవ జయతే :వట్పల్లి** స్త్రీ గర్భములోనే శేషన దుఃఖముతో జీవుడు ప్రవేశిస్తాడు. ఫలదీకరణము జరిగిన తరువాత శిశువు పరిణామక్రమము

ఒక రోజుకు ఖలిలమౌతాడు.

ఐదు రోజులకు బుద్బుదాకారము పొందుతుంది.

పది రోజులకు బదరీఫలములాగా కఠినమైన లిమాంసపు ముద్దగా తయారవుతాడు.

ఒక నెలకు శిరస్సు ఏర్పడుతుంది.

రెండు నెలలకు బాహువులు తదితర అవయవాలు ఏర్పడుతాయి.

మూడు నెలలకు గోళ్లు, రోమాలు, చర్మము, లింగము, నవరంధ్రములు ఏర్పడుతాయి.

నాలుగు నెలలకు సప్త ధాతువులు ఉద్భవిస్తాయి.

ఐదు నెలలకు ఆకలి దప్పికలు ఏర్పడుతాయి.

ఆరు నెలలకు జరాయువు, మావిచేకప్పబడి గర్భంలో దక్షిణాన తిరుగుతుంటాడు.మాతృ భుక్తాన్న పానీయాలచే క్రమక్రమంగా వృద్ధి చెందుతూ దుర్గంధ భూయిష్టమైన మల మూత్రాల గుంటలో ఉన్న పురుగులు, సుకుమారమైన శరీరాన్ని కరుస్తూ ఉండగా, ఆ బాధకు తట్టుకోలేక మాటిమాటికి మూర్ఛబోతాడు. నరకయాతన, నరకానుభవము జీవుడు మాతృ గర్భంలోనే అనుభవించడం ప్రారంభమవుతుంది.

తల్లి తీసుకునే ఆహారములోని, దుస్సాహాలైన కట్వాములు(ఉప్పు) లవణాది పదార్థముల వలన సర్వాంగాల యందు వేదన కలుగుతూ ఉంటుంది. మావి చేత ప్రేవుల చేత చుట్టబడి వక్రీభూతమై




పృష్ఠశిరోధరుడై, అధశిరస్కుడై తల్ల కిందులుగా ఉంటాడు. పంజరంలో పక్షి లాగా జీవుడు గర్భంలో బంధింపబడి ఉంటాడు.

అప్పుడు భగవంతుని దయ వలన, పూర్వ జన్మలలో చేసిన పాపములు గుర్తొస్తాయి. అపుడు గత జన్మలో చేసిన పాప పుణ్యముల కారణంగానే కదా ఈ జన్మమునకు వచ్చింది, అని బాధ పడుతూ ఉంటాడు.

కర్మ ఫలితం అనుభవించడానికే కదా మరలా ఈ జన్మ అని గుర్తుకు వచ్చి బాధపడుతూ ఉంటాడు.

అలా పరితపిస్తూ జీవుడు బంధభూతాలైన సప్తధాతువులు కలిగి, భగవంతుని మీద కృతజ్ఞతతో(మరలా మానవ జన్మ ఇచ్చినందుకు) గద్గద స్వరంతో భగవంతుని ప్రార్థించడం గర్భంలోనే ప్రారంభిస్తాడు..'గత జన్మలలో చేసిన పాపపుణ్యముల సంఘాతమే కదా ఈ మానవజన్మ' అని తలంచుచూ భగవంతునికి మాతృ గర్భంలో ఉన్నప్పుడే మాట ఇస్తాడు. ప్రమాణం చేస్తాడు...

"ఓ శ్రీహరీ! నీ మాయచే మోహితుడు కావడం వలన బిడ్డలు, భార్య, అహంకారము, మమకారము, కామము వీటియందు పడి, సంసార నిమగ్నుడనై, సంసారమే బ్రతుకని మంచి, చెడులను విడచి ధర్మము, అధర్మము అని చూడకుండా, ధన సంపాదనే ధ్యేయంగా, చేయకూడని, చెప్పుకోలేని పాపములు జరగడానికి కారకుడయ్యాను. అలా సంపాదించిన ధనము, భాగ్యములను నా భార్యాబిడ్డలు అనుభవించుచున్నారే కానీ నన్ను గురించి పట్టించుకోవడం లేదు. నేను సంపాదించిన ఆస్తిపాస్తులు బిడ్డల పాలు, పాపములు మాత్రం నా పాలు అయినది.

ఓ భగవంతుడా ఈ దుర్గంధముతో ఈ గర్భములో ఇక ఉండలేను. దయచేసి నన్ను బయటపడవేయుము. నేను బయటపడితే ఈ సారి పాపకృత్యముల జోలికిపోను. నన్ను నమ్ముము. మీ చరణారవిందములను విడువను. ఎల్లప్పుడూ మీ చరణాలనే స్మరిస్తూ ఉంటాను. ఈ సారైనా ముక్తి పొందడానికి ప్రయత్నము చేస్తాను.

ఈ సారి నాకు సంసారబంధములను కట్టబెట్టవద్దు. పొరపాటున కూడా సంసారము జోలికి పోను. పరాత్పరా ఈ మల మూత్ర కూపములోని దుర్గంధమును భరిచలేక, మరియు జఠరాగ్ని రూపంలోని వేడి వలన మాడిపోవుచున్నాను. భరించలేకున్నాను. నన్ను బయట పడవేయుము. మిమ్ములను మరచిపోను!" అని ప్రార్థిస్తాడు జీవుడు.మరి మాతృ గర్భంలో భగవంతునికి ఇచ్చిన మాటను మనము నిలబెట్టుకుంటున్నామా?

ఆలోచించండి. మీరే తగు నిర్ణయం తీసుకోండి. ఎందుకంటే మనము విజ్ఞులము

# కిడ్నీలను దెబ్బతీస్తున్న నిర్లక్ష్యం.. భారీగా పెరుగుతున్న వ్యాధిగ్రస్తులు

నాలుగు నెలలకు సప్త ధాతువులు ఉద్భవిస్తాయి.ఐదు నెలలకు ఆకలి దప్పికలు ఏర్పడుతాయి.ఆరు నెలలకు జరాయువు, మావిచేకప్పబడి గర్భంలో దక్షిణాన తిరుగుతుంటాడు.మాతృ భుక్తాన్న పానీయాలచే క్రమక్రమంగా వృద్ధి చెందుతూ దుర్గంధ భూయిష్టమైన మల మూత్రాల గుంటలో ఉన్న పురుగులు, సుకుమారమైన శరీరాన్ని కరుస్తూ ఉండగా, ఆ బాధకు తట్టుకోలేక మాటిమాటికి మూర్ఛబోతాడు. నరకయాతన, నరకానుభవము జీవుడు మాతృ గర్భంలోనే అనుభవించడం ప్రారంభమవుతుంది.

తల్లి తీసుకునే ఆహారములోని, దుస్సాహాలైన కట్వాములు(ఉప్పు) లవణాది పదార్థముల వలన సర్వాంగాల యందు వేదన కలుగుతూ ఉంటుంది. మావి చేత ప్రేవుల చేత చుట్టబడి వక్రీభూతమై పృష్ఠశిరోధరుడై, అధశిరస్కుడై తల్ల కిందులుగా ఉంటాడు. పంజరంలో పక్షి లాగా జీవుడు గర్భంలో బంధింపబడి ఉంటాడు.

అప్పుడు భగవంతుని దయ వలన, పూర్వ జన్మలలో చేసిన పాపములు గుర్తొస్తాయి. అపుడు గత జన్మలో చేసిన పాప పుణ్యముల కారణంగానే కదా ఈ జన్మమునకు వచ్చింది, అని బాధ పడుతూ ఉంటాడు. కర్మ ఫలితం అనుభవించడానికే కదా మరలా ఈ జన్మ అని గుర్తుకు వచ్చి బాధపడుతూ ఉంటాడు. అలా పరితపిస్తూ జీవుడు బంధభూతాలైన సప్తధాతువులు కలిగి,



భగవంతుని మీద కృతజ్ఞతతో(మరలా మానవ జన్మ ఇచ్చినందుకు) గద్గద స్వరంతో భగవంతుని ప్రార్థించడం గర్భంలోనే ప్రారంభిస్తాడు..'గత జన్మలలో చేసిన పాపపుణ్యముల సంఘాతమే కదా ఈ మానవజన్మ' అని తలంచుచూ భగవంతునికి మాతృ గర్భంలో ఉన్నప్పుడే మాట ఇస్తాడు. ప్రమాణం చేస్తాడు...

"ఓ శ్రీహరీ! నీ మాయచే మోహితుడు కావడం వలన బిడ్డలు, భార్య, అహంకారము, మమకారము, కామము వీటియందు పడి, సంసార నిమగ్నుడనై, సంసారమే బ్రతుకని మంచి, చెడులను విడచి ధర్మము, అధర్మము అని చూడకుండా, ధన సంపాదనే ధ్యేయంగా, చేయకూడని, చెప్పుకోలేని పాపములు జరగడానికి కారకుడయ్యాను. అలా సంపాదించిన ధనము, భాగ్యములను నా భార్యాబిడ్డలు అనుభవించుచున్నారే కానీ నన్ను గురించి పట్టించుకోవడం లేదు. నేను సంపాదించిన ఆస్తిపాస్తులు బిడ్డల పాలు, పాపములు మాత్రం నా పాలు అయినది.

ఓ భగవంతుడా ఈ దుర్గంధముతో ఈ గర్భములో ఇక ఉండలేను. దయచేసి నన్ను బయటపడవేయుము. నేను బయటపడితే ఈ సారి పాపకృత్యముల జోలికిపోను. నన్ను నమ్ముము. మీ చరణారవిందములను విడువను. ఎల్లప్పుడూ మీ చరణాలనే స్మరిస్తూ ఉంటాను. ఈ సారైనా ముక్తి పొందడానికి ప్రయత్నము చేస్తాను.

ఈ సారి నాకు సంసారబంధములను కట్టబెట్టవద్దు. పొరపాటున కూడా సంసారము జోలికి పోను. పరాత్పరా ఈ మల మూత్ర కూపములోని దుర్గంధమును భరిచలేక, మరియు జఠరాగ్ని రూపంలోని వేడి వలన మాడిపోవుచున్నాను. భరించలేకున్నాను. నన్ను బయట పడవేయుము. మిమ్ములను మరచిపోను!" అని ప్రార్థిస్తాడు జీవుడు.మరి మాతృ గర్భంలో భగవంతునికి ఇచ్చిన మాటను మనము నిలబెట్టుకుంటున్నామా? ఆలోచించండి. మీరే తగు నిర్ణయం తీసుకోండి. ఎందుకంటే మనము విజ్ఞులము

# నమ్మించి కిడ్నీ తీసుకున్నారు.. ఉన్న కిడ్నీ చెడిపోయి చావుబతుకుల్లో బాధితుడు!

**- ఏడాదిన్నర తర్వాత వెలుగులోకి..**

**- పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**సత్యమేవ జయతే – మహబూబాబాద్** మహబూబాబాద్ : 'మా నాన్న ధరావత్ చిట్టిబాబుకు మాయ మాటలు చెప్పి అవసరానికి కిడ్నీ తీసుకుని మోసం చేశారు. ప్రస్తుతం ఆయన చావుబతుకుల్లో ఉన్నాడు' అని అతడి కుమార్తె భూక్యా రమాదేవి శనివారం కురవి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు శివారు పొలంపల్లి తండాకు చెందిన ధరావత్ చిట్టిబాబుకు ఇద్దరు కుమారులు నితిన్, రాము, కుమా ర్తె రమాదేవి ఉన్నారు. భార్య విజయ 3 ఏండ్ల క్రితం మృతిచెందింది. నల్లెల్ల శివారు గాజతండాకు చెందిన ధరావత్



చంద్ర అనే వ్యక్తి సంవత్సరంన్నర క్రితం కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా, గాజతండా కు చెందిన ధరావత్ సురేశ్, బానోత్ నవీన్‌తో కలిసి పొలంపల్లి తండాకు చెందిన ధరావత్ రవి వద్దకు వచ్చారు. నలుగురు కలిసి ధరావత్ చిట్టిబాబు ఇంటికి వెళ్లి కిడ్నీ ఇస్తే రెండు ఎకరాల భూమి, రెండు గుంటల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని, భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్య లు వచ్చినా చూసుకుంటామని చెప్పి ఒప్పించారు. కుటుంబసభ్యుల సమక్షంలో అగ్రిమెంటు రాసి, చిట్టిబాబును హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి కిడ్నీ తీయించి, చంద్రకు అమర్చారు.ప్ర స్తుతం చిట్టిబాబుకు ఉన్న ఒక్క కిడ్నీ చెడిపోయింది. ఆరోగ్యం బాగాలేదని, నాడు హామీ ఇచ్చిన వారి వద్దకు వెళ్లి అడిగితే తమకేం సంబంధం లేదని, దిక్కున్నచోట చెప్పుకోమన్నారు. తన తండ్రి అనారోగ్యంతో మహబూబాబాద్ ఏరియా వై ద్యశాలలో చికిత్స పొందుతున్నాడని, మోసం చేసిన చంద్ర, రవి, సురేశ్, నవీన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రమాదేవి ఫిర్యాదులో పేర్కొన్నది.

# హెూంగార్డులపై ఆంక్షల కత్తి

**హెూంగార్డులపై ఆంక్షల కత్తి**

**21 రోజులు విధులకు రాకుంటే వేటే**

**- పది రోజుల్లో వివరణ ఇవ్వకున్నా పనిష్మెంట్**

**- క్రమశిక్షణ చర్యల్లో జరిమానాల విధింపు**

**- రహస్యంగా పోలీసుశాఖ ఉత్తర్వులు జారీ!**

**సత్యమేవ జయతే – హైదరాబాద్ :** 'అన్నా.. ఎప్పుడూ లేనిది కాంగ్రెస్ ప్రభుత్వంలో హెూంగార్డులపై కఠిన ఆంక్షలు పెట్టారు. మా బాధలు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియడం లేదు.' అంటూ కన్నీటి పర్యంతమవుతూ ఆత్మీయులకు, మీడియా ప్రతినిధులకు హెూంగార్డులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వం రహస్యంగా ఇచ్చిన మెమోలు, ఉత్తర్వుల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని చెప్తున్నారు. అసలు ఆ ఉత్తర్వులు ఏంటా అని ఆరాతీస్తే నివ్వెరపోయే వాస్తవాలు తెలుస్తున్నాయి. హెూంగార్డులపై మరింత కఠినమైన ఆంక్షలు విధిస్తూ ఫిబ్రవరి 25న తెలంగాణ పోలీసుశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవైపు స్వచ్ఛంద సేవ అంటూనే రెగ్యులర్ ఉద్యోగుల కంటే దారుణంగా ఆంక్షలు విధిస్తున్నారని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెూంగార్డుల కారుణ్య నియామకాలకు చరమగీతం పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా హెూంగార్డులు వరసగా 21 రోజులు విధులకు




గైర్హాజరైతే సస్పెండ్ చేసే అధికారం ఆయా జిల్లాల యూనిట్ ఆఫీసర్లకు ఇచ్చింది. వెంటనే వారిపై ఎస్పీ విచారణకు ఆదేశించేలా ఏర్పాట్లు చేసింది. దీంతో ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్న చాలామంది హెూంగార్డులు తమ ఉద్యోగాలు వదులుకోకతప్పని పరిస్థితి నెలకొంది. ఇటీవలి జీవోలో రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ అలవెన్స్‌ను రూ.200 ఇస్తున్నామని చెబితే ఫిబ్రవరి 25న ఇచ్చిన సర్క్యులర్ మెమోలో రూ.100 అని పేర్కొంది. కమిటీ పేరుతో చేయని తప్పులకు తమను రోడ్డుపాలు చేస్తారేమోనని హెూంగార్డులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

పోలీసుశాఖ మెమోలోని ముఖ్యమైన అంశాలు 1) 21 రోజుల నిబంధన

హెూంగార్డు 21 రోజుల పాటు అనధికారంగా గైర్హాజరైతే లేదా 3 నెలల వ్యవధిలో 21 రోజుల కంటే ఎకువగా ఆబ్సెంట్ అయితే, లేదా ముఖ్యమైన బందోబస్తు విధులకు క్రమం తప్పకుండా గైర్హాజరైతే అతను యూనిట్ అధికారి/డీసీపీ ప్రధాన కార్యాలయం/డీసీపీ (పరిపాలన) ద్వారా సస్పెండ్ అవుతారు. హెూంగార్డు 10 రోజులలోపు వివరణను సమర్పించాలి. సంబంధిత అధికారి ఆ వివరణతో సంతృప్తి చెందితే, హెూంగార్డును విధుల్లోకి తీసుకుంటారు. లేకపోతే క్రమశిక్షణా కమిటీని ఏర్పాటు చేయడానికి విషయం ముఖ్య కార్యాలయానికి పంపిస్తారు.

2) హెూంగార్డుల క్రిమినల్ కార్యకలాపాలు/దుష్ప్రవర్తన/ఎఫ్ఐఆర్ వంటి అంశాలు

హెూంగార్డు యూనిట్ అధికారి/డీసీపీ ప్రధాన కార్యాలయం/డీసీపీ (పరిపాలన) ద్వారా సస్పెండ్ అవుతారు. ఆ తర్వాత విచారణకు ఆదేశిస్తారు. సంబంధిత అధికారి నుంచి షోకాజ్ నోటీసు జారీ చేస్తారు. హెూంగార్డు 10 రోజులలోపు వివరణను సమర్పించాలి. ఆ వివరణతో అధికారి సంతృప్తి చెందితే, ఆ అధికారి నేరం చాలా తీవ్రంగా లేదని భావిస్తే చర్యలు నామమాత్రంగా ఉంటాయి. ఒకవేళ హెూంగార్డు వివరణ పంపకపోతే, పంపిన వివరణపై అధికారి సంతృప్తి చెందకపోతే వెంటనే క్రమశిక్షణ చర్యల కమిటీకి విషయం తెలియజేస్తారు. ఆ క్రమశిక్షణా కమిటీ కేసును సమీక్షిస్తుంది.

3) గైర్హాజరీని ఎలా పరిశీలించాలి?

ఐదు రోజులకు పైగా హెూంగార్డులు గైర్హాజరు అయితే ఎప్పటికప్పుడు ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపాలి. ప్రతినెలా 24వ తేదీలోపు హెూంగార్డుల హాజరు, గైర్హాజరీని హెచ్‌జీవో కార్యాలయానికి సమర్పించాలి. నెలలో రెండు రోజులు హెూంగార్డులను కవాతుకు పంపాలి. ఆ బాధ్యత సంబంధిత అధికారులదే. ఈ కఠిన నిబంధనలతో హెూంగార్డులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

## వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్



**సత్యమేవ జయతే నాగల్గిద్దా** నాగల్గిద్దా మండలం గ్రామానికి చెందిన హులేప్ప కుమారుడి వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ శంకరం పేట్ టౌన్ యూత్ అధ్యక్షులు భాను గౌడ్ శంకరం పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జహంగీర్ పండరి ఉమాకాంత్ కొండల్ తదితరులు కలరు

# గౌడన్నల పోరుకు తలొగ్గిన సర్కారు..

**ఆగమేఘాలపై సర్క్యులర్ జారీచేసిన ప్రభుత్వం**

**సర్క్యులర్‌తో సరిపెట్టొద్దు.. జీవో ఇచ్చేదాకా పోరాటం**

**త్వరలో లక్షలాది మందితో మహాసభ: గౌడ సంఘాలు**

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : నీరాకేఫ్‌ను పూర్తిస్థాయిలో గీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగించడానికి నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నీరాకేఫ్‌కు సంబంధించి టూరిజం, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఎండీ ప్రకాశ్‌రెడ్డితో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని గౌడ సంఘాల నేతలు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పల్లె లక్ష్మణ్‌రావు తదితరులు కలిశారు. నీరాకేఫ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం, గౌడ సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ గౌడ సంఘం భవన నిర్మాణానికి ప్రముఖులందరినీ కలుపుకుని మార్చి తర్వాత భవన నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ట్యాంక్ బండ్ మీద సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి స్థలం పరిశీలన అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తనకు అప్పగించారని తెలిపారు.




**సర్కారు సర్క్యులర్ జారీ**

గౌడ సంఘాల నేతలు మంత్రి పొన్నంతో సమావేశమైన తర్వాత నీరాకేఫ్‌ను కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగించేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఆగమేఘాల మీద సర్క్యులర్ జారీ చేసింది. మరోవైపు గౌడన్నల ఉపాధి కోసమే నిర్మించిన నీరాకేఫ్‌ను ఇతర వర్గాల వారికి ధారాదత్తం చేసేందుకు ప్రభుత్వం యత్నించిన విషయాన్ని 'నమస్తే తెలంగాణ' పసిగట్టింది. ఫిబ్రవరి 23న 'త్వరలో నీరాకేఫ్ ఎత్తివేత?' అనే శీర్షిక కథనం ప్రచురించింది. దీం తో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో గౌడ సంఘాలు, వారి అనుచరులు నీరాకేఫ్‌ను సందర్శించి.. పథకం ప్రకారం నీరాకేఫ్‌ను ఆగంపట్టిస్తున్న తీరును ఎండగట్టారు. ఈ నేపథ్యంలో నీరాకేఫ్, నీరా ప్రాసెసింగ్ యూనిట్ల అన్యాక్రాంతంపై 'నమస్తే తెలంగాణ' నాటి నుంచి వరసగా కథనాలు రాస్తూనే ఉంది. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ సంఘాలు వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తూ, సమావేశాలు పెడుతుండటంతో పాటు ఈ నెల 17న హైదరాబాద్‌లో మహాధర్నాను చేపట్టాయి. దీంతో ప్రభుత్వం ఆగమేఘాల మీద కొన్ని షరతులతో కూడిన సర్క్యులర్ ఇచ్చింది. వరుస కథనాలు రాసిన 'నమస్తే తెలంగాణ'ను గౌడ సంఘాల నేతలు అభినందించారు.

# ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్.. అన్ని సీఎం రేవంత్ రెడ్డినే..

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్.. అన్నీ సీఎం రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో శాఖాధిపతులు కేవలం ఉత్సవ విగ్రహాలే అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మరి సీఎస్, డీజీపీ, పీసీసీఎఫ్‌లు కేవలం ఏసీ గదుల్లో కూర్చొని లక్షల జీతాలు తీసుకోవడానికేనా? కేటీఆర్, హరీష్ రావు మీద అక్రమ కేసులు, పీసీసీఎఫ్‌ను బైపాస్ చేయడం చూస్తే నిజమే అనిపిస్తుంది. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనలో తప్పులేదు, కానీ బిజినెస్ రూల్స్ ఫాలో కావాలి కదా? రేపు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు అవుతారు? అసలే మీ దురాశలకు,




తప్పులకు రోజూ అధికారులను బలిచేస్తున్నరు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

నేడు అటవీ శాఖలో ఉన్నత స్థాయి అధికారికి చెప్పకుండా ఆ శాఖ అధికారులను విదేశీ పర్యటనకు పంపడం అనేది అధికారులను అణిచివేసే కుట్రే. ముఖ్యమంత్రికి తెలియకుండా మంత్రి వర్గమో లేదా ఎమ్మెల్యేలో విదేశాలకు వెళ్తే సీఎం ఏం చేసేవారు? ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డోబ్రియాల్ సీనియర్ అండ్ సిన్సియర్ ఆఫీసర్. ఈ అధికారికి ఒక మాటైనా చెప్పకుండా ఇతర అధికారులను విదేశీ పర్యటనకు పంపడం ఆ అధికారిని అవమానించడం కాదా? హెచ్‌వోడీ రికమెండేషన్ లేకుండా అసలు భారత ప్రభుత్వం ఏ విధంగా పొలిటికల్ క్లియరెన్స్ ఇచ్చింది?? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# ఎండుతున్న పంటలు మండుతున్న గుండెలు





**: వోల్టేజ్ తో కాలిపోతున్న మోటార్లు**

**దిక్కు తోచని స్థితిలో రైతన్నలు**

**కన్నీరు పెడుతున్న రైతన్నలు**


**తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుల వేడుకోలు**






సత్యమేవ జయతే పుల్కల్ వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న మండల రైతులకు ఈ కాలం కలిసి రాకపోవడంతో బోల వద్ద సాగు చేసిన కొద్దిపాటి వరి పంటను మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు వందల ఎకరాలలో బోర్ రా కింద వరి పంటను సాగు చేశారు అయినప్పటికీ అట్టి పంటకు నీరు పారించేందుకు రైతులు తమ పొలాల వద్దకు వెళ్లినప్పటికీ అక్కడ విద్యుత్ కొరత వల్ల మెరుగైన విద్యుత్ యొక్క పోవడమే ఒకే ఎత్తు కారణమైతే అసలు కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పు డు పోతుందో అర్థం కాని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు రైతులు తమ బోరు బావుల వద్ద లక్ష లా రూపాయలు వెచ్చించి వరి పంట సాగు చేసినప్పటికీ నాట్లు వేసి రెండు నెలలు గడక ముందే ప్రభుత్వం అందిస్తున్న లోఅల్టేజ్ వల్ల తమ బోరు బావులు కాలిపోతున్నాయని ఆ గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఇప్పటికైనా ప్రభుత్వం మెరుగైన విద్యుత్ అందించి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి పరిస్థితి గత పది సంవత్సరాలు పాలించిన బి. ఆర్. ఎస్ పార్టీ అధినేత అయిన చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్ని అప్పుల పాలు చేసినా తెలంగాణ రైతులను మాత్రం మెరుగైన విద్యుత్ తో పాటు ప్రతి రైతుకు 24 గంటల విద్యుత్ సరఫరా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు గత ఎన్నికల్లో అడ్డగోలుగా సాధ్యంలో కానీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మే విధంగా చేసి వారి ఓట్ల తోటి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇచ్చిన హామీలలో ఎలాంటి హామీలను నెరవేర్చకపోవడంతో అట్టి కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొంది : ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మధ్యలోనే కూలిపోవడం ఖాయమని పలువురు నిపుణులు అంటున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల పట్ల శ్రద్ధ వహించి వారికి నిరంతరాయంగా మెరుగైన విద్యుత్ను 24 గంటలపాటు అందించి వారి పంట పొలాలను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు పరిస్థితి ఇలాగే ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల ను ప్రతి గ్రామంలో నిలదీసి తమ సమస్య పరిష్కారం అయ్యేవరకు యొక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలా మా ముందుకు వస్తారని ఆయా గ్రామీణ ప్రజలు కోరుతున్నారు ఇచ్చిన హామీ లే నెరవేర్చడంలో కాలేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని పలు గ్రామీణ ప్రజలు రైతులు కోరుతున్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవ జయతేనాగలిగిద్దనాగలిగిద్ద మండలం శేరిధామరగిద్ద గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గణపతి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రషీద్ యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,నాయకులు శ్రీధర్ పటేల్ శంకర్ సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విఠలేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతే బినాగలిగిద్దనాగలిగిద్ద మండలం ఎనాక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఠలేశ్వర రుక్మిణి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి మాజీ ఉప సర్పంచ్ పండరి గ్రామ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకులు విట్టల్ పండరీ రెడ్డి నాగిరెడ్డి విట్టల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ లో బస్సు ఢీకొని వృద్ధురాలుమృతి.



సత్యమేవ జయతే -వికారాబాద్ టౌన్ఆదివారం ఉదయం వికారాబాద్ డిపోకు చెందిన బస్ మహిళ ను ఏ పి 29 జడ్ 1785 బస్ ఢీకొట్టింది ఈమెను వికారాబాద్ ప్రభుత్వ హాస్పటల్ కు పోయిన ఆమె మృతి చెందారు.యాచకురాలు మృత దేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్లో ఉంచారు ఈమె వికారాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ఉండేది ఈమె కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వికారాబాద్ పోలీస్ లకు సంప్రదించాలని కోరారు...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసిన వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్.... సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానం వికారాబాద్ రాజకీయాల గురించి చర్చించారు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి . సూచించారు

## లాసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే లాసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఆలస్యంగా ప్రారంభమయ్యింది. సాయంత్రం 4గంటల తర్వాత దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు.

షెడ్యూల్ ప్రకారం శనివారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకావాల్సి ఉండగా, ఉదయం నుంచే అభ్యర్థులకు ఎదురుచూపులు తప్పలేదు. ఎట్టకేలకు సాయంత్రం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. తొలిరోజు కేవలం 30 మంది మాత్రమే దరఖాస్తులు సమర్పించారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముంది.

## నాలుగు నిమిషాల్లోనే ఏటీఎంను కొల్లగొట్టారు.. మహేశ్వరంలో ఘటన



సత్యమేవ జయతే – మహేశ్వరం మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో దొంగలు రెచ్చిపోయారు. మండలంలోని రావిర్యాలలో ఎస్‌బీఐ ఏటీఎంను పగలగొట్టిన దుండగులు భారీగా నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున కారులో వచ్చిన దుండగులు.. ఏటీఎంలోని సీసీ కెమెరాలు, సైరన్ ధ్వంసం చేశారు. గ్యాస్ కట్టర్, ఇనుప రాడ్లతో ఏటీఎం మెషిన్‌ను బద్దలు కొట్టారు. డబ్బును తీసుకొని పారిపోయారు. కేవలం నాలుగు నిమిషాల్లోనే పనిపూర్తిచేసి డబ్బు ఎత్తుకెళ్లారు. ఘటనా స్థలానికి చేరుకున్న మహేశ్వరం డీసీపీ సునితా రెడ్డి, ఏసీపీ రాజు ఏటీఎంను పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. బృందాలుగా ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్నారు. కాగా, రెండు రోజుల క్రితం ఏటీఎంలో రూ.30 లక్షలు పెట్టినట్లు బ్యాంక్ మేనేజర్ వెల్లడించారు.

## డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి బీఆర్ఎస్ ఎంఎల్ఏ ల కోటలో ఉన్నా ఎమ్మెల్సీ స్థానాన్ని నియమించాలి : బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్


సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్జోగులాంబ గద్వాల్ : గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ఎంఎల్ఏ కోటలో ఉన్న ఎమ్మెల్సీ స్థానాన్ని డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారికి కేటాయించాలి. ఎందుకు అంటే ప్రవీణ్ కుమార్ గారూ పార్టీ కష్ట కాలంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ లో జాయిన్ అయి ఈరోజు అన్ని పార్టీ కార్యక్రమంలో పాల్గొని పార్టీ నీ ముందుకు నడిపిస్తున్నాడు కావునా వెంటనే బీఆర్ఎస్ ఎంఎల్ఏ లా కోట ఒక ఎమ్మెల్సీ స్థానం వస్తోంది కాబట్టి డాక్టరు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ఇవ్వాలి అని అన్నారు.



వెంటనే కేటీఆర్ గారు మరియు కేసీఆర్ గారు అంత పార్టీ పెద్ద నాయకులూ అందరు కలిసి ప్రవీణ్ కుమార్ గారిని అసెంబ్లీ కి పంపాలి ఎందుకు అంటే ప్రశ్నించే గొంతుకగా కచ్చితంగా మండలి అసెంబ్లీలో మాట్లాడే దమ్ము ధైర్యముల నాయకుడు మన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని వెంటనే ఎమ్మెల్సీగా నియమించి మండలిలో ప్రశ్నించే గొంతుగా మన బిఆర్ఎస్ పార్టీ తరఫున అధికార పార్టీని గడగడలాడించే నాయకుడు మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు కాబట్టి వెంటనే ఎమ్మెల్సీ గా నియమించాల్సిందిగా గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారి కేసీఆర్ గారిని కోరుతా ఉన్నాము. మండలి లో మన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారూ మాత్రమే మాట్లాడే నాయకుడు

మాజీ ఐపీఎస్ అధికారి కావడం వలన ఏ డిపార్ట్మెంట్లో అయినా అన్ని విషయాలు తెలుసుకుని మన పార్టీ తరపున శాసనమండలి లో అధికార పార్టీకి ధీటుగా దమ్మున్న నాయకుడిగా మాట్లాడుతాడు కాబట్టి మన పార్టీ తరపున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని ఎమ్మెల్సీగా నియమించాలని గద్వాల బిఆర్ఎస్ నాయకులు బండారి సునంద్ గారు అన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సత్యమేవ జయతే నాగల్ గిద్దనగల్ గిద్ద మండల%ഥ%గ్రామ ఆప్తులు మైత్రి హులెప్ప గారి కుమారుని యొక్క వివాహ వేడుకల్లో పాల్గొని వదువారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు బోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగన్న న్యాయవాది శ్రీకాంత్ %జుఖుఎం% చైర్మన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## నామకరణ నూతన వస్త్రధారణ మహోత్సవ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సత్యమేవ జయతేనాగలగిద్ద**నాగల్ గిద్దా మండల ఆప్తులు బిరదర్ సంగమేశ్వర్ కూతురి నామకరణ మహోత్సవం మరియు మనూరు మండల పరిధిలోని మైకోడ్ గ్రామ ఆప్తులు గుండోల బీరప్ప గారి కూతురు యొక్క నూతన వస్త్రధారణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్, రాజు ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి నిర్వహణ వేడుకలు




**సత్యమేవ జయతే- నిజామాబాద్** ఆదివారం నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ శ్రీమతి సింధు శర్మ, ఆదేశాల మేరకు ఉదయం 11:00 గంటల సమయంలో నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సీ.పీ (అడ్మిన్) జి. బస్వరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల పాద రావు 90వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఫోటోకు పూలమాలలు వేసి అనంతరం అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ ఈయన 1935, మార్చ్02 న కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలాబాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చదివినారు.ఈయన మూడుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికై, శాసనసభ స్పీకర్ గా పని చేశారు ఈయన ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే వారు. 1999 ఏప్రిల్ 13 సంవత్సరంలో మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్ళి వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సలైట్లు ఆపి ఆయనతో మాట్లాడాలని చెప్పి, లోపలికి తీసుకెళ్లి తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు .ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకుడిని నిష్కారణంగా హతమార్చిన మావోయిస్టులపై విమర్శలు గుప్పుమన్నాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పట్టినట్లు చెప్పుకునే నక్సలైట్స్ లు ఇలాంటి దుశ్చర్య కు పాల్పడడం ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా విమర్శించారు. ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ జయంతి సందర్భంగా అదనపు డి.సి.పీ (ఏ.ఆర్) రాంచందర్ రావు, ఆఫీసు సూపరింటెండెంట్ శంకర్ ,మరియు %=×% (వెల్ఫేర్) శ్రీనివాస్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి. ఆర్.బి సి.ఐ శ్రీ సతీష్, మరియు సిబ్బంది, సి.ఎస్బి , ఆర్.ఎస్.ఐ నిషిత్, ఐటి కోర్, పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కంప్లైంట్ సెల్, స్పెషల్ పార్టీ సిబ్బంది హాజరు అయ్యారు

## "ఒకరికి తెలియకుండా మరొకరితో యవ్వారం.. వెలుగులోకి నిత్య పెళ్లి కొడుకు లీలలు



**సత్యమేవ జయతే -జగిత్యాల**నిత్య పెళ్లి కొడుకుగా మారిన తన భర్త చిర్ర గోపిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్‌ను కలిసి అభ్యర్థించింది. అతని వల్ల ఎంతో మంది యువతలు జీవితాలను నాశనం అయ్యే ప్రమాదం ఉన్నందున అతనిపై కఠినంగా వ్యవహరించాలని కోరింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.
ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భర్త ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత మొఖం చాటేసి మరో మూడు పెళ్లిల్లు చేసుకున్నాడని ఓ భార్య కన్నీటి పర్యంతం అయింది. తనతో విడాకులు కావాలని కోర్టును ఆశ్రయించినప్పటికీ విచారణ జరుగుతుండగానే మరో వివాహం చేసుకున్నాడు ఘనుడు. దీంతో మరోసారి న్యాయం కావాలంటూ రోడ్డెక్కి ఆ అభాగ్యురాలు.
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మంజులను, జగిత్యాల రూరల్ మండలం సోమనపల్లికి చెందిన చిర్ర గోపి ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం కూడా కలిగిన తరువాత ఐదేళ్ల క్రితం తనతో విడాకులు ఇప్పించాలని చిర్ర గోపి కోర్టును ఆశ్రయించాడు. అయితే విడాకులపై కోర్టు తీర్పు వెలువడకముందే వేరే వారిని ప్రేమ పేరుతో వివాహం చేసుకుంటూ మోసం చేశాడు. ముచ్చటగా మూడో వివాహానికి సిద్ధమయ్యాడు.తనకు జరిగిన అన్యాయం మిగతా యువతులకు జరగకూడదన్న కారణంతో తాను పోలీసులను ఆశ్రయించినట్టు మంజుల వెల్లడించింది. అర్థాంతరంగా తన జీవితాన్ని వదిలేసి ముంబాయిలో మరో మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడని, కర్ణాటకకు చెందిన మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడని ఆరోపించింది. ఫిబ్రవరి 16వ తేదీన గోపి కుటుంబ సభ్యుల సమక్షంలోనే వివాహం జరిగింది. ముంబాయి థానే ప్రాంతంలో ఓ కళ్లు దుకాణంలో పని చేస్తున్న గోపి గురించి పిబ్రవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## పులుమద్ది బీరప్ప జాతరలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్. వికారాబాద్ మండలం పులు మద్ది గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరైనారు . స్పీకర్ ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బీరప్ప స్వామి ఆశీస్సులతో వికారాబాద్ నియోజకవర్గనీ మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.బీరప్ప స్వామిని దర్శించుకునారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఫుల్ మద్ది మాజీ సర్పంచ్ బోయినీ శివయ్య బందేలి పిల్లారం మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు....

# హన్మకొండలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో రాష్ట్ర స్థాయి సమావేశం

### కౌన్సిల్ ఎన్జీవో రాష్ట్ర స్థాయి సమావేశం
### సమావేశంలో పాల్గొన్న జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాస్ రావు




**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 2 (సత్యమేవ జయతే)**నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో రాష్ట్ర స్థాయి సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ జూనియర్ కళాశాల వేదికగా నిర్వహించిన సమావేశానికి జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం లు హాజరయ్యారు ఈ సందర్భంగా అయిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగినా అప్పుడే పుట్టిన శిశువు నుండి పండు ముసలి వారితో పాటు సమాజానికి పర్యావరణానికి మానవహక్కులకు కూడా ఎలాంటి నష్టం జరిగిన మా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సంస్థ సభ్యులు నిస్వార్థంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా అండగా నిలిచి ఎక్కడ అన్యాయం జరిగినా మా సంస్థ సభ్యులందరూ వెళ్లి అవసరం ఉన్న చోట ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా కూడా సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు మనం మంచి పని చేస్తే మంచి చేసే వ్యక్తులను సంస్థలను కొంత మంది బురద చల్లే ప్రయత్నం చేస్తారని అలాంటి సంస్థలను వ్యక్తులను పట్టించుకోకుండా మన పని విధానాన్ని మనం చేసుకుంటూ ముందుకు వెళితే సమాజంలో మనకు గుర్తింపు ఉంటుందని అప్పుడే సమాజంలో సంస్థకు వ్యక్తులకు గౌరవం దక్కుతుందని తెలిపారు నిస్వార్థంగా పనులు చేసే వ్యక్తునే సమాజం గుర్తించుకుంటుందని సంస్థ సభ్యులందరూ సంస్థకు సమాజానికి మనసా వాచా కర్మణా అనే నినాదంతో పనిచేయాలని సంస్థ సభ్యులకు సూచించారు అలాగే ప్రభుత్వం వెంటనే మానవహక్కుల కమిషన్ చైర్మన్లను లోకాయుక్త చైర్మన్లను నియమించి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చౌహాన్ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ పరకాల సమ్మయ్య గౌడ్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ప్రశాంత్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాటూరి రవీందర్ గౌడ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూశంకర్ మహిళా అధ్యక్షురాలు పాత రాణి వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శి బండి విజయ కోడూరి శ్రీదేవి ముంజలక్ష్మి తొట్టి మంజుల వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బేతి విశ్వ బంధు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రవి ముదిరాజ్ జిల్లా కార్యదర్శి గాదగోని బిక్షపతి గౌడ్ నూనె రంజిత్ మారపాక రమేశ్ లతో పాటు ఎన్ హెచ్ ఎస్ సి రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్ర లోని వివిధ జిల్లాల సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యమ కారుడు మహేందర్ రెడ్డికి ఘన నివాళులు

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి
### రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్ .నవాబ్ పేట్. మండలం తిమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి.తెలంగాణ ఉద్యమంలో మహేందర్ రెడ్డి పాత్ర మరలేనిదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. మహేందర్ రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా.. శుభప్రద్ పటేల్ తో పాటు నవాబు పేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి.. మహేందర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం,ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు. అదేవిదంగా ఉద్యమకారులను పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం వాటా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకుండా ఉద్యమాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం శాంత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, మాణిక్య రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి, మల్లేశం, జైపాల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, నాగేష్ ఉద్యమకారులు తిమ్మని శంకర్ , ప్రభాకర్ రెడ్డి కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మాణిక్ రెడ్డి, చంద్రారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆనాటి ప్రధాన రథం నేడు కనుమరుగు..

**సత్యమేవ జయతే- కొండాపూర్**

వ్యవసాయరంగంలో చోటు చేసుకున్న మార్పులతో కాడెద్దుల బండి నామ రూపాలు లేకుండా పోతోంది..
ధాన్యరాసులను తరలించిన బండి .. నేడు శిథిలమై
చెదలకు ఆహారంగా మారింది. ఆ నాడు.. కాడెద్దుల బండి ఉన్న రైతులను సాటి రైతులు పెద్దరైతుగా భావించేవారు. ఈ నాడు..
ఆ బండి స్థానంలో ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు చేరిపోయాయి. ప్రస్తుతం కూడా ఇనుముతో చేసిన కాడెద్దుల బండి అక్కడక్కడా దర్శనమిస్తున్న,నాటి వైభవాన్ని తలపించేదిగా లేదని చెప్పవచ్చు.
ఎందుకంటే నాడు పూజనీయమైన స్థానంలో
కాడెద్దుల బండి ఉండేది.. నేడు ఆస్థానం లేదు.
కేవలం ఉపయోగకర వస్తువుగా చూస్తున్నారు.
గ్రామీణ ప్రజలు వ్యవసాయ ఉత్పత్తుల తరలింపుతో పాటు
శుభాకార్యాలకు హాజరైయ్యే ప్రధాన రవాణా వాహహానంగా సహితం ఉపయోగించే వారు. ఈ నేపథ్యంలో వాటిని అలంకరించి శుభాకార్యలకు ఉపాయగించే వారు.
అదేవిధంగా కొన్ని పండగలకు గ్రామాల్లో ఊరేగించి,
వాటి ఓఔనాత్యాన్ని రైతులు చాటి చెప్పేవారు.
అంతేకాకుండా,
కొందరికి పరోక్షంగా ఉపాధిని కూడా అందించిన ఘనత కూడా ఎద్దుల బండికి ఉండేది.





రైతులు పండించిన దాన్యాన్ని,
మార్కెట్లకు తరలించే ప్రధాన వాహనంగా ఈ బండి ఉపయోగపడేది.

దీంతో ఎద్దులు బండి వారికీ జీవనోపాదిగా విరాజిల్లినది.
అంతే కాకుండా నాడు గృహ నిర్మాణా లకు సంబంధించిన రాయి, మట్టిని కూడా ఈ బండ్లసహాయంతో తరలించే వారు.
ఇంతటి ఘనకీర్తి నొందిన ఎద్దుల బండ్ల మార్పులో భాగంగా
రోజు రోజుకు కనుమరుగవుతోందని చెప్పవచ్చు.

వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులకు ,
అనుగుణంగా ఎద్దులబండి అవసరం తగ్గుముఖం పడుతోంది.

కొన్నాళ్లకు ఎద్దులబండిని ప్రదర్శన శాలలో పురావాస్తు ఆధ్వర్యంలో భావి తరాలు ఆస్వాదించే రోజులు సమీంలోనే ఉన్నాయని చెప్పక తప్పదు.
కొండాపూర్ లో శిథిలావస్థలో పడి ఉన్న ఎద్దులబండి!

**వ్రైటర్ బై -షేక్ మన్సూర్**

# కబ్జా కురల్లో ఫుల్కల్ గ్రామ పంచాయతీ భూమి







### పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ కార్యదర్శి
### అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమి
### ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికి కొమ్ముకాస్తున్న గ్రామ కార్యదర్శి.
### బి: అట్టి స్థలంలో ఒక నిరుద్యోగి బతుకుతెరువుకోసం అట్టి కాలి స్థలంలో చిన్న డబ్బా ను పెట్టుకుంటే అట్టి డబ్బాను గ్రామ కార్యదర్శి పోలీసుల సహాయంతో అక్కడి నుండితొలగించారు ఇది ఎక్కడి న్యాయం అని అట్టి డబ్బా యజమాని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

**సత్యమే సత్యమేవ జయతే ఫుల్కల్ ప్రతినిధి**

పూర్తి వివరాల్లోకి వెళితే ఫుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కూరగాయల మార్కెట్లో ఉన్న ఖాళీ స్థలంలో తన జీవనోపాధి కోసం ఒక డబ్బులు పెట్టుకున్నాడు పెట్టిన వారం రోజుల్లోనే అతని డబ్బాను ఇరుగు పొరుగు వాళ్ల మాటలు విని అట్టి డబ్బాను అక్కడి నుండి తొలగించడమే కాకుండా అట్టి డబ్బాను రోడ్డుకు అడ్డంగా పెట్టారు ఎందుకు ఎందుకు నా డబ్బులు అక్కడినుండి తొలగించవలసిన అవసరం ఏం వచ్చింది అది ప్రభుత్వ భూమి కాబట్టి అట్టి ప్రభుత్వ భూమిలో ఎవరైనా ఏదైనా చేసుకోవచ్చు కానీ ఫుల్కల్ కార్యదర్శి పెత్తందారులకు కొమ్ము కాస్తూ నిరుపేదల పట్ల చిన్నచూపు చూడడం ఎంతవరకు సమంజసం అని ఆయన కన్నీరు మున్నేరు పెట్టారు ఇది ముమ్మాటికి ఫుల్కల్ గ్రామస్తులైన కొందరు రాజకీయాలు చేసి నిరుపేద కుటుంబానికి చెందిన. ఓ న్న పురం. కిట్టు ఇతనికి తండ్రి లేడు కనీసం గుంట భూమి కూడా లేదు ఇలాంటి వ్యక్తి జీవన ఉపాధి కోసం ఒక చిరు డబ్బాను పెట్టుకుంటే గ్రామంలో చలామణి అవుతున్న అధికార పార్టీ నాయకులు గ్రామ కార్యదర్శి తో కుమ్మక్కై పంచాయతీ స్థలంలో పెట్టుకున్న డబ్బాను ఏ అధికారం తోటి అతని డబ్బాను ఎందుకు తొలగించారో దీనికి గ్రామ కార్యదర్శి సంజాయితీ ఇవ్వాలి లేదా కూరగాయల మార్కెట్లో పెద్ద మోరిపై డబ్బులు పెట్టుకోవడానికి ఎవరు అనుమతిచ్చారు వెంటనే గ్రామ కార్గ్రామ కార్యదర్శి స్పందించి పంచాయతీ స్థలంలో ఉన్న డబ్బాలను వెంటనే కాలేజ్ చేయించాలి లేనియెడల పంచాయతీ కార్యదర్శి పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు అప్పటికి కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తే జిల్లా కలెక్టర్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారుగ్రామ కార్యదర్శి స్పందించి పంచాయతీ స్థలంలో ఉన్న డబ్బాలను వెంటనే కాలేజ్ చేయించాలి లేనియెడల పంచాయతీ కార్యదర్శి పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు అప్పటికి



కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తే జిల్లా కలెక్టర్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు

# కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టు తప్పులుగా ఉందంటున్న ప్రజలు

కమలాపూర్, ఫిబ్రవరి 2 (సత్యమేవ జయతే)కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పూర్తిగా తప్పుల తడకగా మారిందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామాలకు సర్పంచి పదవీకాలం ముగిసిన తర్వాత అదే స్థానంలో స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్న ఎంపీడీవో గుండె బాబు పర్యవేక్షణలో కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో సామాన్యుల పేర్లు కాకుండా ధనికుల పేర్లు ఉండడం శోచనీయమని ప్రభుత్వ పథకాలు ఏవైతే ఉన్నాయో అవి పేదవారికి అందకుండా రాజకీయ నాయకులు మరియు అధికారుల అండదండలతో బడా బాబులు సొంతం చేసుకోవడం ఎంతవరకు సరి అయినదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కానిపర్తి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇలా ఎలా జరిగిందని హవాక్కవుతున్నారు

ఇందులో రాజకీయ నాయకుల అండదండలు మరియు స్పెషల్ ఆఫీసర్ అండదండలు ఉన్నాయన్న అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు గ్రామాలలో ఉండే రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం పేద ప్రజలకు పథకాలను అందకుండ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మరోసారి ఇందిరమ్మ ఇళ్లలో లిస్టులో జరిగిన అవకతవకలను స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఎంపీడీవో గుండె బాబు



పునర్ పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేశారు ఏవైతే ప్రభుత్వపథకాలు పేద ప్రజల కోసం అమలు చేస్తుందో వాటిని పేద ప్రజలకు అందేలా చూడవలసిన బాధ్యత అధికారులకు ఉందని సూచించారు అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు

# ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన

**సత్యమేవ జయతే -మునుగోడు** పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడులో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు ఆదివారం మునుగోడు లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్




నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమని సకలాంగుల రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించే పంచాయతి నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నామని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని %ూ×జజ% ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటికీ హామీనీ నెరవేర్చేందుకు ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు ముక్కు నేలకు రాసి మునుగోడులో తమ సంఘం నిరసన తెలిపిందని ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు సంఘం మునుకోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి మునుగోడు మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంగం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న రేణుక అలివేలు మంగమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

# చిన్నతనం -తొలి అడుగులు










## మాచెపల్లి మన్సూర్ -పట్టుదలతో పురోగమించిన ప్రయాణం!

## కొండాపూర్ మండల వ్యాప్తంగా మీసేవ ద్వారా సేవామార్గంలో మహోజ్వల యాత్ర

**సత్యమేవ జయతే- కొండాపూర్** పట్టుదల, కృషి, సేవా భావం ఉంటే విజయం ఎంత దూరమైనా చేరుకోగలిగినదేనని నిరూపిస్తున్న వ్యక్తి మాచెపల్లి మన్సూర్. చిన్నతనం నుండి అనేక కష్టాలను ఎదుర్కొన్న మన్సూర్, జీవితంలో ప్రతి అడ్డంకిని ఓ అవకాశంగా మార్చుకుంటూ మీ సేవ ద్వారా ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్నారు.

**చిన్నతనం %-% తొలి అడుగులు**

1994లో రషీద్ మియా, అహ్మది బేగం దంపతులకు కొండాపూర్ గ్రామంలో జన్మించిన మన్సూర్, తన చిన్నతనంలోనే అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. కుటుంబం, చదువు, జీవన ప్రయాణం ఎన్నో మలుపులను చూసిన మన్సూర్, చిట్టిగడ్డ గ్రామంలోని సాధన స్కూల్లో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు.

**తల్లి ప్రేమ, భాషపై పట్టుబడి తిరిగొచ్చిన ప్రయాణం**

చిట్టిగడ్డ, రైల్వే స్టేషన్ న్యూ హార్వెస్ట్ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న సమయంలో, తల్లి తన కుమారుడికి మాతృభాష తెలుగు మీద ప్రావీణ్యం పెంచాలనే ఉద్దేశంతో తిరిగి కొండాపూర్‌కు తీసుకెళ్లారు. అక్కడ ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి నుండి తిరిగి చదువులు ప్రారంభించి, పదవ తరగతి వరకు ప్రయాణం కొనసాగింది.

**ఎమీ సేవా ప్రయాణం – గ్రామానికి డిజిటల్ సేవలు**

2011లో, %వీవవ ాావఝు% కేంద్రం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కంప్యూటర్ కోర్సులు నేర్చుకున్న మన్సూర్, Vikarabad%లోని Net World Solutions% సంస్థలో PGDCA, మల్టీమీడియా, హార్డ్‌వేర్ కోర్సులను పూర్తి చేశారు. అప్పట్లో గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేని పరిస్థితిలో, మొబైల్ డేటా ద్వారా సేవలను ప్రజలకు అందించారు.

**-సామాజిక సేవ %-% ప్రజల హృదయాల్లో స్థానం**

2014లో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా, తన లక్ష్యాన్ని మరవకుండా సేవా మార్గంలో నడిచారు. 2019లో వార్డ్ మెంబర్ ఎన్నికల్లో కేవలం 6 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు, కానీ అదే విజయానికి దారి తీసే మెట్టుగా మార్చుకున్నారు.

**-మీ సేవ ద్వారా గ్రామానికి కొత్త వెలుగు**

తెలంగాణ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా డిజిటల్ సేవలను అందిస్తూ, గ్రామంలో సేవా గుణంతో ప్రాచుర్యం పొందారు. మీ సేవ కేంద్రంలో మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తూ, తనే కాదు, ఇతరుల జీవితాల్లో మార్పు తెచ్చారు.

**ముమ్ముందు లక్ష్యాలు %-% ఉన్నత స్థాయికి ఎదగాలి**

టెక్నాలజీ మారుతున్నకొద్దీ కొత్త పరిజ్ఞానాన్ని అలవర్చుకుంటూ, మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న మాచెపల్లి మన్సూర్, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూనే ఉన్నారు.

"సేవే నాకు ధ్యేయం %-% ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తాను" అంటున్న మన్సూర్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనసారా కోరుకుందాం!

**రైటర్ బై జె. భాస్కర్**
**ఎడిటర్ సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక**
**తెలంగాణ రాష్ట్రం**

# రంజాన్ మాసం రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటలు షాపులు ఓపెన్

**సత్యమేవ జయతే- హైదరాబాద్** రంజాన్ మాసం సందర్భంగా..తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. షాపులు, వ్యాపార సముదాయాలు 24 గంటలూ తెరిచేందుకు అనుమతించింది. ఈరోజు నుంచి 31 వరకు షాపులు, సముదాయాలూ ఓపెన్ చేసుకోవడానికి కార్మికశాఖ ముఖ్యకార్యదర్శి,ఉత్తర్వులు జారీ చేశారు.


అయితే ఆ ఉత్తర్వుల్లో కీలక అంశాన్ని ప్రస్తావిం చారు.. 'చట్టంలోని నిబంధనల ప్రకారం రోజుకి 8 గంటలు లేదా వారానికి 48 గంటలకు మించి పనిచేసినపుడు ఆ ఉద్యోగులు,



కార్మికులకు సాధారణ వేతనం కన్నా రెండింతలు చెల్లించాలి' అని సూచించారు.

జీవో నం.476కు లోబడి సెలవుల్లో పనిచేసిన కార్మికులకు ప్రత్యామ్నాయ సెలవు ఇవ్వాలని.. మహిళా ఉద్యోగులకు రాత్రివేళల్లో పనిచేసేందుకు అనుమతి ఇచ్చింది

# భర్త, ఇద్దరు పిల్లలను వదిలేసి సోషల్ మీడియాలో పరిచయమైన ప్రియుడితో పారిపోయిన వివాహిత



**సత్యమేవ జయతే -మేడ్చల్**మేడ్చల్ జిల్లా పేట్ బాషీరాబాద్ పీయస్ పరిధిలో గతనెల 5న తన భార్య సుకన్య(35) కనిపించడం లేదంటూ మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చిన భర్త జయరాజ్
తన భర్త, ఇద్దరు పిల్లలను వదిలేసి సోషల్ మీడియాలో పరిచమైన గోపి(22)అనే వ్యక్తితో వెళ్లిపోయిన సుకన్య
తన భార్య, ప్రియుడు బైక్‌పై వెళ్తున్నారని తెలిసి, ఫాలో అయి మేడ్చల్ ఆక్సిజన్ పార్క్ వద్ద పట్టుకున్న భర్త జయరాజ్‌బైక్‌ను వదిలేసి రన్నింగ్ బస్సు ఎక్కి పరారైన గోపి, సుకన్య
పీఎస్‌కు వెళ్లి కంప్లైంట్ చేసిన జయరాజ్.. కేసు నమోదు చేసిన పోలీసులు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన....

## ఎర్రబెల్లి దయన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శాతపూరం రైతులు

## ఫలించిన ఎర్రబెల్లి దయన్న కృషి.

## -పవర్ లో ఉన్నా లేకున్నా పవర్ ఫుల్ నాయకుడు ఎర్రబెల్లిలి

## ఎండుతున్న పంట పొలాలను చూసి గుండె బరువైంది దయన్నకు

## -రైతుల కన్నీటి గోస చూసి చలించిపోయిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



సత్యమేవ జయతే- జనగామ జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శాతపూరం గ్రామ రైతులు దయన్నను కలిసి పంట పొలాలు ఎండిపోతున్నాయి అని మొరపెట్టుకున్నారు

వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయన్ననీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి గోదావరి జలాలు విడుదల చేయాలని కోరారులి

నిన్న రాత్రి నుండి (4ఎల్) కెనాల్ కాల్వ ద్వారా శాతాపూరం గ్రామానికి గోదావరి జలాలు విడుదల చేయగా పుష్కలంగా కాలువ ప్రవహిస్తున్న జలాలను చూసి రైతులు హర్షం వ్యక్తం చేసారులి
మాజీ మంత్రి వర్యులు
ఎర్రబెల్లి దయన్న గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దయన్న సేవ మరువలేనిది అని ప్రతిపక్షంలో ఉన్న ప్రజల పక్షమే దయన్నా అంటూ తెలిపారు. కార్యక్రమంలో రైతులు ఏలూరు కృష్ణమూర్తి అనగంటి సోమ నరసయ్య నాయిని నర్సిరెడ్డి బానోత్ రమేష్ బానోతు శంకర్ పసులాది పోశయ్య పసులాది రాజు వేల్పుల అనిల్ కంజర్ల మల్లయ్య లచ్చయ్య కిషను నరేష్ గాదరి హరీష్ బీరెల్లి వేణు బీరెల్లి రవివర్మ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా, మల్కాపూర్ గ్రామ శివారులోని సంయుక్త స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన సైన్స్ ఎక్సిబిషన్




సత్యమేవ జయతే-సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని సంయుక్త స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన సైన్స్ ఎక్సిబిషన్ నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి
ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తయారీ ప్రాజెక్టులను పరిశీలించి, వాటి వినూత్నతను ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల ప్రయోజనాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ అనుకూల ఆవిష్కరణలు, శాస్త్రీయ ప్రమాణాలతో తయారు చేసిన ప్రయోగాలను గమనించి సాయినాథ్ గారు విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని కలిగించేలా సూచనలు అందించారు.ఎక్సిబిషన్ నిర్వహించిన టీచర్లు, నిర్వాహకులు సాయినాథ్ గారిని శాలువాతో సన్మానించి, మేమెంటో అందజేశారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందించిన సాయినాథ్ గారు, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజ్ఞానాన్ని పొందారు.

సత్యమేవ జయతే



# శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ గ్లోబల్ హీరో





**శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ గ్లోబల్ హీరో**

**• ఐ ఐ టిలలో బ్యాక్ బెంచ్ లె ఉంటాయి,బ్యాక్ బే%శీ%చేర్ లు ఉండరు.**

**• ఐ ఐ టి విద్యార్థులు, టీచింగ్ సిబ్బంది నాకు అతిథులు, మిమల్ని పార్లమెంట్ కు ఆహ్వానిస్తున్న.**

**• సృజనాత్మకత, ఆవిష్కరణలె భారత్ పెట్టుబడి శాస్త్ర, సాంకేతిక రంగాలె భారత్ ను శాసిస్తున్నాయి.**

**• అర్థవంతమైన పరిశోధనలకు మూలం ఐ ఐ టి లు**

**కృత్రిమ మేదా( ఏఐ)నూతన శకానికి నాంది, ఒక నూతన విప్లవం.**

**విద్యార్థులు భారత దేశ వారసత్వాన్ని అభివృద్ధి చేయాలి.**

**• ప్రశ్నలు అడగడం ,ప్రశ్నలకు సమాధానాలు వెతకడం విద్యార్థులు నేర్చుకోవాలి.**

**విలువలతో కూడిన విద్య అవసరం.**

**• విద్యార్థులు ఆలోచన శక్తి ని పెంచుకోవాలి, మానవత్వాన్ని అలవరుచుకోవాలి.**

**• ఈ ఐ ఐ టి లో 5000 మంది విద్యార్థులకు,600 మంది టీచింగ్ సిబ్బందికి ప్రపంచాన్ని మార్చే శక్తి ఉంది.**

**• టెక్నాలజీని గ్రామీణ ప్రాంతాలకు చేరావేయాలి గ్రామీణ ప్రాంతాలనుంచి అందుకోవాలి**

**• విద్యార్థి జీవితం లో మార్పు ముఖ్యం , స్థిర లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి.**

**• చంద్రయాన్ -2 ,3 సమయం లో భారత్ ఎన్నో సవాళ్లు ఎదుర్కొని విజయవంతం చేశాం.**

**విద్యార్థుల పెట్టుబడి సృజనాత్మకత,ఆవిష్కరణలు**

**• వ్యాపార, పారిశ్రామిక వేత్తలు ఎదగాలి.**

**భారత్ వివిధ భాషల నిలయం,పార్లమెంటు లో అన్ని భాషలు ట్రాన్స్లేట్ అవుతున్నాయి.**

**సోషల్ మీడియా చాలా శక్తి వంతంగా తయారు అయింది.**

**బ్యాంకింగ్ ,డిజిటల్ ఇండియా సేవలో దేశం ముందుకు పోతుంది.**

**విమర్శలకు లోను కావొద్దు... విమర్శను ఆదర్శంగా తీసుకోవాలి.**

**- ఉప రాష్ట్రపతిజగదీప్ ధంఖర్**

సత్యమేవ జయతే– సంగారెడ్డి హైదరాబాద్ ఐఐటి నీ ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్, శ్రీమతి సుదేశ్ దన్కర్ సందర్శించారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఉపరాష్ట్రపతిని ఐఐటి వారు శాలువాతో బుద్ధుని ప్రతిమతో ఉపరాష్ట్రపతి దంపతులను గవర్నర్ను సత్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు.సాంకేతిక విద్య ప్రగతి గురించి విద్యార్థులు అధ్యాపకులతో ముచ్చటించారు.

ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ..

నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఆవిష్కరణలు, పరిశోధనలపై, ఆర్థిక వ్యవస్థ పలు అంశాలను విద్యార్థులతో ఉపరాష్ట్రపతి పంచుకున్నారు. విభిన్న భాషలు, సంస్కృతల నేపధ్యం భారతదేశం... 5 వేల సంవత్సరాల పూర్వం నుంచి భారతదేశం మేదో పరంగా ఉన్నతంగా ఉందన్నారు. ఐఐటీల శాస్త్రయ పరిశోధనలతో 20 కోట్ల మంది రైతులకు నేరుగా బ్యాంకుల్లో ... ప్రోత్సాహం పొందుతున్నారని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలతో డిజిటల్ మార్కెటింగ్ అభివృద్ధి చెందిందన్నారు. విద్యార్థులు సృజనాత్మకతపై దృష్టి సారించాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ఒక గ్లోబల్ లీడర్ గా ఎదగాలన్నారు. విద్యార్థులు ఐఐటీ ల విద్యార్థులు, అధ్యాపకులు తనకు అతిథులని... పార్లమెంటును సందర్శించాలని కోరారు. చంద్రయాన్ తొలిదశలో విఫలమైనప్పటికీ.. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని విజయవంతం చేశామన్నారు. ఐఐటీ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా రాణించాలన్నారు. ఐఐటి ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు .గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐఐటీ చైర్మన్ బివి మోహన్ రెడ్డి, ఐఐటి డైరెక్టర్ బీ ఎస్ మూర్తి, పార్లమెంటు సభ్యుడు.. ఎం రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు

మొక్క నాటారు, జ్యోతి ప్రజ్వలన చేశారు అని పెట్టండి, ఐ ఐ టి వారు శాలువా , బుద్దుని ప్రతిమ తో ఉప రాష్ట్రపతి దంపతులను, గవర్నర్ ను సత్కరించారు.

## ప్రియురాలి తల్లిపై దాడి చేసిన ప్రియుడు.. గొంతు పిసికి చంపేందుకు యత్నం



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : తమ ప్రేమకు అడొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లిపై ప్రియుడు అత్యంత దారుణంగా దాడి చేశాడు. ఆమెను గొంతు పిసికి చంపేందుకు యత్నించాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలో వెలుగు చూసింది.

సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్‌కుమార్, జాడి సుష్మిత అనే యువతితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. ఇది గమనించి కూతురు సుష్మితను తల్లి మందలించింది. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చింది తల్లి. ఈ క్రమంలో తమ ప్రేమకు అడ్డు వస్తుందనే కారణంతో ఎలాగైనా తనను చంపాలనే కసితో బహిరంగంగానే ప్రియురాలి తల్లిని తీవ్రంగా కొట్టి గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశాడు రాజ్‌కుమార్.

అప్రమత్తమైన స్థానికులు.. సుష్మిత ఇంటికి చేరుకుని రాజ్‌కుమార్‌ను అడ్డుకున్నారు. అప్పటికే సుష్మిత తల్లికి ఊపిరాడటం లేదు.. ఆమెకు తీవ్ర రక్తస్రావం జరిగింది. మొత్తానికి బాధితురాలు ప్రాణాలతో బయటపడింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. రాజ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

## మల్కపేట రిజర్వాయర్‌లో నీళ్లు నింపండి..

## ఈఎన్‌సీ అనిల్‌కుమార్‌కు కేటీఆర్ సూచన



సత్యమేవ జయతే - సిరిసిల్ల సిరిసిల్ల : కేసీఆర్ సర్కారు హయాంలో మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ చేసి సిద్ధం చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతులు సైతం పంటలు సాగు చేసుకున్నారని వారికి తప్పనిసరిగా నీళ్లు అందించాలని నీటి పారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్‌కు సూచించారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయంలో కోనరావుపేట ప్రజాప్రతినిధులు కేటీఆర్‌ను కలిశారు. పంటలు ఎండిపోతున్నాయని.. రిజర్వాయర్ నింపి నీళ్లు అందివ్వాలని కోరారు. దీంతో వెంటనే కేటీఆర్ మిడ్ మానేరు ఎస్ఈ సుమతితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. తర్వాత ఈఎన్‌సీ అనిల్‌కుమార్ ఫోన్‌లో మాట్లాడారు. మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ చేసి సిద్ధం చేశామని రైతులు సైతం భారీగా పంటలు వేసుకున్నారరని ఈఎన్‌సీ అనిల్ కుమార్‌తో కేటీఆర్ అన్నారు. మిడ్ మానేరులో 16 టీఎంసీల నీటి నిలువ ఉందని వెంటనే రిజర్వాయర్‌లోకి విడుదల చేయాలని కోరారు. ఇటీవల కూడా ట్రయల్ రన్ చేయడంతో రైతులు 80 నుంచి 90మోటార్లు తెచ్చుకుని, విపరీతంగా పంటలు వేసుకున్నారని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే దాదాపు 2 వేల ఎకరాల పంట ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతానికి 0.5 టీఎంసీల నీటి సరఫరా చేస్తే పంటలు ఎండకుండా కాపాడవచ్చని, తర్వాత మరికొంత నీటిని విడుదల చేయాలని సూచించారు. ఇదే విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడానని మీకు కూడా తాను ఈ విషయాన్ని చెబుతానని అన్నారని కేటీఆర్ తెలిపారు. మిడ్ మానేరు నుంచి మల్కపేటకు నీరు చేరేందుకు సుమారు 48 గంటల సమయం పడుతుందని కేటీఆర్ అన్నారు.

## అద్దె చెల్లించకపోవడంతో.. ఆప్ కార్యాలయానికి లాక్




సత్యమేవ జయతే - భోపాల్

భోపాల్ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కార్యాలయానికి కొన్ని నెలలుగా అద్దె చెల్లించడం లేదు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యాలయానికి ఇంటి యజమాని తాళం వేశాడు. అయితే తమ నిజాయితీకి ఇది నిదర్శమని ఆప్ తెలిపింది. నిధులు లేకపోవడంతో అద్దె చెల్లించలేదని పేర్కొంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ఆప్ కార్యాలయానికి మూడు నెలలుగా అద్దె చెల్లించలేదు. ఈ నేపథ్యంలో అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న ఆ పార్టీ కార్యాలయానికి ఇంటి యజమాని తాళం వేశాడు.

కాగా, మధ్యప్రదేశ్ ఆప్ జాయింట్ సెక్రటరీ రమాకాంత్ పటేల్ దీనిపై స్పందించారు. స్థానిక నిధులతో పార్టీ వ్యవహారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ కార్యకర్తల ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఆయన అన్నారు. ఆఫీస్ అద్దె మొత్తం ఎంత, ఎన్ని నెలలు చెల్లించాలో అన్న వివరాలు తనకు తెలియవని చెప్పారు. 'మేం నిజాయితీగా పనిచేసినప్పుడే ఇలా జరుగుతుంది. ప్రస్తుతం మా పార్టీ వద్ద నిధులు లేవు. కాబట్టి మేం అద్దె చెల్లించలేకపోయాం. మేం నిజాయితీపరులం. పరిస్థితులు మెరుగుపడతాయి' అని అన్నారు.మరోవైపు మధ్యప్రదేశ్ బీజేపీ ప్రతినిధి నరేంద్ర సలుజా దీనిపై స్పందించారు. 'ఎంపీలోని ఆప్ కార్యాలయానికి లాక్ పడింది. ఆ తర్వాత కాంగ్రెస్‌దే' అని ఎక్స్‌లో విమర్శించారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. కేవలం 22 సీట్లకే పరిమితమైంది. మొత్తం70 స్థానాలకుగాను 48 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది.

## సీనియర్ ఐపిఎస్ అధికారి శ్రీ పివి సునీల్ కుమార్ గారిని సస్పెండ్ చెయ్యడం చాలా దారుణం,,



సత్యమేవ జయతే - అమరావతి అమరావతి : శనివారం నాడు సాయంత్రం ఇంటికి వెళ్లి మీరు డిజిపి గా వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారా అని అడిగి తన అభిప్రాయాన్ని వ్రాత పూర్వకంగా తీసుకొని యుపిపిఎస్సి కి నూతన డీజీపీ నియామకం కొరకు లిస్ట్ పంపించి వెను వెంటనే ఏవేవో కుంటి సాకులు చూపించి సస్పెండ్ చెయ్యడం ఈ ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదం,,

ఎప్పుడో వారు విదేశాలకు వెళ్లిన విషయం లో,,,,,, " ఇప్పుడు మే నెలలో నూతన డీజీపీ నియామకం చెయ్యవలసి ఉండగా సునీల్ గారే సీనియర్ అయినందున వారికి ఆ పదవి రాకుండా అడ్డుకొనేందుకే " సస్పెండ్ చెయ్యడం అనేది ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొన్న చర్య మాత్రమే,,

డాక్టర్ సుధాకర్ గారిని అత్యంత ఘోరంగా చంపిన పోలీస్ వారిని ఇంతవరకు ఏమి అనలేదు

చీరాల లో కిరణ్ ని చంపిన పోలీస్ వారిమీద కూడా ఎలాంటి చర్యలు లేవు

28 మందిని ఎస్సి లను చంపినప్పుడు ఉదాసీన వైఖరి చూపిన పోలీస్ లపై ఎలాంటి చర్యలు లేవు రాజధాని ఉద్యమకారులపైన ఉక్కుపాదం మోపిన పోలీస్ మీద చర్యలు లేవు, లోకేష్ గారి పాదయాత్రను అడ్డుకొన్న పోలీస్ చంద్రబాబు గారి బస్సు ను అడ్డుకొన్న పోలీస్,,వీరందరి మీద ఎలాంటి చర్యలు లేవు,,,,,,

947.50 కోట్ల రూపాయలు బ్యాంకు లను మోసం చేసిన రఘురామ పెట్టిన కేసులో మాత్రమే ఆయన చెప్పినట్టు గా ఈ కూటమి ప్రభుత్వం ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి మీద కక్ష పూరితంగా ఉద్దేశ్య పూరితంగా చర్యలు తీసుకోవడం సస్పెండ్ చెయ్యడం " ప్రతీకార " చర్యలకు పరాకాష్ట లాగుంది,,

గతంలో ప్రజలు జగన్ కి అధికారం ఇస్తే అతను పరిపాలన మానేసి ప్రతీకారం మాత్రమే చేసాడు,, అందుకే 11 కి పరిమితం అయ్యాడు,,,ఇప్పుడు మీరుకూడా అలాగే చేస్తున్నారు చాలా గొప్పగా " రెడ్ బుక్ " రాజ్యాంగం అంటూ గొప్పలు చెప్పుకొంటున్నారు,, చరిత్ర పునరావృతం అవుతుంది,, ఒక్కసారి ఆలోచించండి,, ఈ చర్యను వెనక్కు తీసుకోండి,,,

అధికారం లో ఉన్నాం కనుక ఏమి చేసిన చెల్లుతుంది అనుకొంటే,, ఎందరో నియంతలు కాల గర్భం లో కలిసి పోయారు,, గుర్తుంచుకోండి,

" పీవీ సునీల్ కుమార్ గారి అక్రమ సస్పెన్షన్ వెంటనే ఎత్తి వేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( భీమరావు అంబేద్కర్ ) పార్టీ రాష్ట్ర విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. "

## రంగారెడ్డి జిల్లా స్వేరోస్ సన్నాహక సభ

**- భీమ్ దీక్ష ప్రారంభ సభ గోడపత్రిక విడుదల**

**- ముఖ్యఅతిథిగా స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలారం జగన్**



**సత్యమేవ జయతే – రంగారెడ్డి** రంగారెడ్డి : ఆదివారం రోజు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో భీమ్ దీక్ష ముగింపు సభ యొక్క కార్యచరణను స్వేరోస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివకుమార్ మరియు తలకొండపల్లి స్వేరోస్ మండల కమిటీ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం జిల్లా జరిగే నేలకొండపల్లి లో జరిగే భీమ్ దీక్ష ప్రారంభ సభ గురించి వివరించి గోడపత్రిక విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వేరోస్ సీనియర్ నాయకులు లింగం, జంతుక శంకర్, అదేవిధంగా రంగారెడ్డి జిల్లా స్వేరోస్ నాయకులు, జంతుక బాలరాజ్, మల్లేష్, శ్రీరాములు, సాయిబాబు, అదేవిధంగా ఆర్ఎస్పీ ఫౌండేషన్ ముఖ్య నాయకులు అశ్విన్ కుమార్, కిరణ్, చందు,రాము, వెలి జర్ల స్వేరో సర్కిల్ కమాండర్ అశోక్ సంధ్య, తలకొండపల్లి స్వేరో సర్కిల్ కమాండర్ సురేష్, మహేష్, గిరి శ్రీకాంత్, మహేష్, చందు, వివిధ మండలలా ఆర్ఎస్పి అభిమాన నాయకులు, గ్రామ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడికి కేసీఆర్ ఆర్థికసాయం



సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకుడు డోకుపర్తి సుబ్బారావుకి పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం అందజేశారు. కొంతకాలంగా సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేసీఆర్.. ఆయన్ను ఎర్రవల్లిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం టౌన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు అయిన సుబ్బారావు.. కేసీఆర్‌కు వీరవిధేయుడిగా ఉన్నారు. సోషల్‌మీడియా వేదికగా కేసీఆర్ సందేశ్ పేరిట పార్టీ కార్యకలాపాలను ఆయన ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలోనే ఆయన్ను ఎర్రవల్లికి ఆహ్వానించి ఆయన వివరాలను తెలుసుకున్నారు. ఆర్థిక సాయం అందజేశారు. కాగా, ఆపదలో ఉన్న తనను ఆదుకున్న పార్టీ అధినేత కేసీఆర్‌కు సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# : సీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం : కేటీఆర్

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల   రాజన్న సిరిసిల్ల : కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు



ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు.

కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

%ళి10:38రావీ, 3/2/2025ర% ం91 63097 61306: ఎండ్

# సమాజానికి దిక్సూచి పంచాంగం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సమాజానికి దిక్సూచి పంచాంగం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
సత్యమేవ జయతే – నల్గొండ
నల్గొండ : హిందూ ధర్మ సాంప్రదాయాల్లో ఏ శుభకార్యాలు నిర్వహించాలన్న పంచాంగంలోని తిథులు, ఘడియల ఆధారంగానే నిర్ణయించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు అన్నారు.
సమాజానికి దిక్సూచి పంచాంగం.
నల్గొండ జిల్లా జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం, జిల్లా తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రముఖ పురోహితులు, సిద్ధాంతి, పెన్నా మోహన్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ కర్త బ్రహ్మశ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి రచించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర 2025– 26 పంచాంగాన్ని.. ఇవాళ హైదరాబాద్‌లో మంత్రులు వేర్వేరుగా ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా పెన్నా మోహన్ శర్మ ప్రతి సంవత్సరం పంచాంగాలను రూపొందించి బ్రాహ్మణ సమాజానికి అందించడం హర్షనీయమన్నారు. బ్రాహ్మణ అర్చకులకు ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ధూప దీప నైవేద్య పథకంలో పనిచేస్తున్న అర్చకులు అందరికీ ప్రతినెల గౌరవ వేతనాలను ప్రభుత్వము అందచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పెన్నా మోహన్ శర్మతో పాటు ఆయన వెంట ప్రముఖ సిద్ధాంతి పంచాంగ కర్త దివిజ్ఞాన సిద్ధాంతి తదితరులు ఉన్నారు.

ఈ నెల 4న నల్గొండలో పంచాంగ వితరణ..

రాష్ట్ర మంత్రులతో ఆవిష్కరించిన శ్రీ విశ్వాస నామ సంవత్సర పంచాంగ వితరణ కార్యక్రమం ఈ నెల



4న మంగళవారం నల్గొండలోని రాక్ హిల్స్ కాలనీలో నిర్వహిస్తున్నట్లు పంచాంగ రూపకర్త జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం నల్గొండ అధ్యక్షులు పెన్నా మోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3:



15 గంటలకు రాఖీ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 6లో నిర్వహించే కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా బ్రాహ్మణులు, అర్చకులు, పురోహితులు అందరూ హాజరై పంచాంగాలను స్వీకరించాలని కోరారు.

# ఎకరానికి రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలి : రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

ఎకరానికి రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలి : రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి
సత్యమేవ జయతే : రామన్నపేట
రామన్నపేట : రామన్నపేట మండలంలో భూగర్భ జలాలు అడగంటి ఎండిపోయిన వరి పంటను ప్రభుత్వ యంత్రాంగం, వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30 వేల రూపాయలు అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. జనంపల్లి గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలిసి నీరందక ఎండిన రైతు పండుగ రాజమల్లు వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 28000 ఎకరాల వరి పంట వేస్తే ఇప్పటికి 800 ఎకరాల వరి పంటకు నీరందక ఎండిపోయాయని అన్నారు. సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం, కొమ్మాయిగూడెం, రామన్నపేట, జనంపల్లి, పిల్లిగూడెం గ్రామాల్లో ఇప్పటికే పంటలు ఎండుతున్నాయన్నారు.వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే.. ఇంకా 10 రోజుల్లో ఎండలు ముదిరితే ఇంకా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతీ ఎకరాకు రైతుకు పెట్టుబడి 30వేల రూపాయల వరకు వస్తుందని అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు,గొరిగే సోములు, మేడి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు

వరంగల్‌లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు
సత్యమేవ జయతే – వరంగల్
వరంగల్ : వరంగల్‌లోని మామునూరులో నూతన విమానాశ్రయాన్ని నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి కింజారాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని సేకరించి ఇస్తే వెంటనే పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ వార్తను ప్రజలతో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.
హైదరాబాద్‌లోని సీజీవో టవర్స్‌లోని పీఐబీ సెమినార్ హాల్‌లో కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో ఇప్పటివరకు కేవలం ఒకే ఒక విమానాశ్రయం ఉన్నదని ఆయన అన్నారు. దీర్ఘకాలంగా ఉన్న ప్రజల డిమాండ్ దృష్టిలో పెట్టుకొని వరంగల్ సమీపంలోని మామునూరులో మరొక నూతన ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమని ఆయన అన్నారు.

దేశానికి స్వాతంత్రం రాకముందే 696 ఎకరాలలో మామూనూర్‌లో విమానాశ్రయం ఉండేదని రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. 1981 వరకు అక్కడ విమాన సేవలు కొనసాగాయని ఆయన తెలిపారు. ఆ ఎయిర్‌పోర్టులో కేవలం 1800 మీటర్ల రన్ వే మాత్రమే ఉన్నదని, అది కూడా శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌పోర్టు కోసం 2800 మీటర్ల రన్ వే ఉండాలనే నిబంధనలు ఉన్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో 280 ఎకరాల స్థలాన్ని సేకరించాలని కోరడం జరిగింది చెప్పారు. ఇందుకోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్థల కొనుగోలు కోసం జీవో జారీ చేసిందని దీంతో నూతన ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ



సంస్కృతిని ప్రతిబింబించేలా మామునూరులో టెర్మినల్ భవనాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగితే కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, ఉత్పత్తుల రంగానికి లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.

అత్యధిక జనాభా ఉన్న చిన్న చిన్న నగరాల్లో సైతం నూతన ఎయిర్‌పోర్టులను నిర్మిస్తున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తెలంగాణలో కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద, నిజామాబాద్‌లోని జక్రాన్ పల్లి లో కూడా నూతన విమానాశ్రయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదన వచ్చాయని పేర్కొన్నారు. వాటి అనుకూలతపై విమానయాన శాఖ సర్వే నిర్వహిస్తుందని అన్నారు. 2008లో హైదరాబాద్‌లోలోని శంషాబాద్ సమీపంలో జీఎంఆర్ సంస్థ ద్వారా అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు జరిగిందని, 150 కిలోమీటర్ల లోపు రాబోయే 25 ఏళ్ల వరకు ఎలాంటి విమానాశ్రయాలు ఏర్పాటు చేయకూడదని అప్పట్లో షరతులు విధించడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఇటీవల జీఎంఆర్ సంస్థ జనరల్ బాడీ మీటింగ్‌లోచర్చించి వారి తరఫు నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకున్నామని తెలిపారు.

కేంద్ర గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అప్పటి కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలిసి వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మించాలని పలుమార్లు కోరడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణలో అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని, ఇక్కడ సంస్కృతి ఎంత గొప్పదని ఆయన అన్నారు. ముఖ్యంగా రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు కోసం జరిగిన ఓటింగ్ లో మొదటిసారి ఓటమి గురయ్యామని, రామప్ప గుడికి దగ్గరలో ఎయిర్ పోర్ట్ లేకపోవడమే ఇందుకు కారణమని తెలిసిందన్నారు. దాంతో అప్పట్లోనే త్వరలో తాము వరంగల్ లో నూతన ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు దేశాలకు హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. హామీలకు ఆయన ప్రస్తుతం మామునూరులో నూతన ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా తెలంగాణకు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున ప్రధాని మోదీకి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.



# జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉద్రిక్తత..

# విధ్వంసం కేసులో ఒకరు అరెస్ట్

సత్యమేవ జయతే – కోల్‌కతా
కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థి సంఘం ఎన్నికల తేదీలను వెంటనే ప్రకటించాలని స్టూడెంట్స్ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల నిరసన హింసాత్మకంగా మారింది. ఉపాధ్యాయ సంఘం కార్యాలయాన్ని వారు ముట్టడించి నిప్పంటించారు. దీంతో యూనివర్సిటీలో పరిస్థితులు అదుపుతప్పాయి.

కాగా, మార్చి 1న విద్యా శాఖ మంత్రి బ్రాత్య బసు, జాదవ్ యూనివర్సిటీని సందర్శించారు. విద్యార్థులు ఆయన వాహనాన్ని చుట్టుముట్టి దాడి చేశారు. కారు బానెట్‌ను ధ్వంసం చేశారు. దానిపై బ్రోకర్ అని రాశారు. వాహనంపైకి బూట్లు విసిరారు. విద్యార్థుల నిరసన నేపథ్యంలో మంత్రి బసు రెండు గంటలపాటు వాహనంలో చిక్కుకుపోయారు. పరిస్థితిని నియంత్రించేందుకు పోలీసులు ఇబ్బందిపడ్డారు. మరోవైపు మంత్రి కాన్వాయ్ ముందుకు కదలడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. దీంతో స్టూడెంట్స్ మరింత రెచ్చిపోయారు. మంత్రి బసు కారు విండోను ధ్వంసం చేశారు. దీంతో అద్దం పగలడంతో మంత్రి బసు ఎడమ చేతికి గాయమైంది. ఆయనను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యూనివర్సిటీలో జరిగిన విధ్వంసకర సంఘటనలపై పోలీసులు ఏడు కేసులు నమోదు చేశారు. ఆదివారం ఒకరిని అరెస్ట్ చేశారు.

కాగా, విద్యార్థులను రక్షించడంలో యూనివర్సిటీ యాజమాన్యం విఫలమైందని స్టూడెంట్ సంఘాలు ఆరోపించాయి. విద్యా శాఖ మంత్రి బసు రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. మార్చి 3న పెద్ద ఎత్తున నిరసనకు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు ఎలాంటి విఘాతం కల్పించబోమని విద్యార్థి సంఘాలు తెలిపాయి. అయితే యూనివర్సిటీలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా పోలీసులను మోహరించారు.

## ఎడిటోరియల్


# అన్నదాతలు అనాధలా?

'బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి కాదు, భారత రైతు సమితి. కేసీఆర్ అంటే కాల్వలు, చెరువులు, రిజర్వాయర్లు' అని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు చెప్పుకుంటే చెప్పుకోవచ్చు గాక. మరి ప్రతిరోజు ఎక్కడో ఓచోట రైతు ఆత్మహత్యల వార్తలను మనం ఎందుకు చూస్తున్నాం? ఈ ప్రశ్నకు బదులేది? అలా చూసి చూసి మన హృదయాలు కూడా మొద్దుబారుతున్నాయేమోనని భయం కొల్పుతున్నది కదూ. కాలం కలసిరాక, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర సర్కారులు, మార్కెట్ దళారులు, వ్యాపారులు, బ్యాంకులు, వడ్డీవాళ్లు చేసే మోసాలు తాళలేక అప్పులు బాధలు పెరిగి, అభిమాన ధనుడైన రైతు గత్యంతరం లేని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడనే విషయం అందరకూ తెలిసిందే. వడ్ల గింజలో బియ్యపు గింజలా ఇదో బహిరంగ రహస్యం.దభారతదేశం వ్యవసాయ దేశం కనుక దేశాభివృద్ధి ఏదైనా సరే రైతు కేంద్రంగానే సాగాలనే స్వరాజ్య లక్ష్యానికి అడుగడుగునా తూట్లు పడుతూనే ఉన్నాయి. 1990లో ప్రారంభమైన ప్రపంచీకరణ సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు ముమ్మరమవుతున్న కొద్దీ రైతు రోడ్డున పడటం తీవ్రమవుతున్నది. వ్యవసాయం మనదేశానికి ప్రాణప్రదమైన ఉపాధిరంగమే కాదు, మన భారతీయుల జీవన విధానం, సంస్కృతి. ఈ సత్యాన్ని దోపిడీ పాలకులు విస్మరించారు. అందుకే వ్యవసాయంపై మన పార్లమెంటులో స్థిరమైన ఓ శాస్త్రీయ చర్చ జరగాలన్న జాతీయ పాత్రికేయులు పాలగుమ్మి సాయినాథ్ మాటలు అరణ్యరోదనగానే మిగిలాయి. ఆగస్టు 15న అందరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉంటే, మనోజ్‌రాథోడ్(35) అనే మహారాష్ట్ర యువరైతు ఈ వ్యవసాయంతో నేను బతకలేకపోతున్నాను మొర్రో అంటూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఒక్క ఏడాదిలో మహా రాష్ట్ర విదర్భ ప్రాంతంలో 1565మంది రైతులు ఇలా ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు వార్తలొచ్చాయి. 'అయితే ఇదేం కొత్త సమస్య కాదు, ఎన్నో ఏండ్ల నుండి రైతులు ఇలా చచ్చిపోతునే ఉన్నారు. ఇది మామూలే' అని సాక్షాత్తూ ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ చాలా తేలిగ్గా పెదవి విరిచారు.మనిషి ప్రాణానికి, అందునా అన్నంపెట్టే రైతన్న బలవన్మరణం పట్ల ఆ శాఖ మంత్రి హృదయ స్పందన ఇదా! రైతుకు ఇస్తున్న విలువ ఇదా? అని నివ్వెరపోవడం కొందరికే పరిమితమైపోయింది. అసహజ మరణం పట్ల మానవ స్పందన ఇంతగా జడత్వానికి లోనవడం విషాదమే కాదు, ఆత్మహత్యా సదృశ్యం కూడా అనేది మానసిక శాస్త్రవేత్తల విశ్లేషణ.2021లో దేశవ్యాప్తంగా 10,381 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు సమాచారం. 1995 నుండి దేశంలో నాలుగు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డట్టు అంచనా. ఈ సంఖ్య చిన్నదేమీ కాదు. దేశ విస్తృత ప్రయోజనాలతో ముడిపడిన కీలకమైన సున్నితాంశంగా దీనిని పరిగణించాలని సుప్రీంకోర్టు అప్పుడు వ్యాఖ్యానించింది. రైతు రక్షణకు తాత్సారం చేయక వ్యవసాయనికి సంబంధించి ఓ సమగ్ర జాతీయ విధానం రూపొందించాలని కూడా ఉద్ఘాటించింది. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మన తెలంగాణలో ఈ పదేండ్ల కాలంలో 88వేల మంది రైతులు మృతిచెందినట్టు కాంగ్రెస్ నేత రేవంతరెడ్డి విమర్శిస్తున్నారు. అంటే సగటున ఏడాదికి 8వేల మందికి పైగా మృతి. ఇది కూడా పెద్ద సంఖ్యే. కోట్లాది రూపాయల రైతు బంధు వంటి పథకాల దారి పథకాలదే. ఫలితాల దారి ఫలితాలదే అన్న చందంగా తయారైంది పరిస్థితి.రైతు కోరుకుంటున్నది నేడు ప్రధానంగా వ్యవస్థాగత సాయం. ముందుగా కల్తీలేని విత్తనాల సరఫరా, సకాలంలో నీరు, విద్యుత్ సౌకర్యం, ఇబ్బందులు లేని పెట్టుబడి, కల్తీలేని ఎరువులు, పురుగుమందులు, సేంద్రీయ వ్యవసాయం అయితే తగు వనరులు, పనిముట్లు సరఫరా, అన్నింటికంటే ముఖ్యం. పంట చేతికొచ్చాక గిట్టుబాటు ధర, కొనుగోలు. రైతు ఖాతాలకు వెనువెంటనే డబ్బు జమ. ఇవేమీ రైతుకు పేరాశలు కావు. దక్కవలసిన న్యాయం. కానీ దక్కదు. వీటన్నింటికి కేంద్ర, రాష్ట్ర సర్కారులు రాజకీయ సంకల్పంతో పూచీపడకపోవడం వల్లనే రైతు పరిస్థితి నానాటికి విషమిస్తున్నది. పద్మవ్యూహంలో చిక్కిన అభిమన్యుడిలా జీవన పోరాటం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా ఎంతకాలం? రైతుల్నే కాదు, రైతు పక్షపాతి అయిన ప్రతిపౌరుడ్ని వేధిస్తున్న ప్రశ్న ఇది.అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలకు కళ్ళముందే చేతికొచ్చిన పంట అతలాకుతలమై లబోదిబో అంటుంటే బీమాకింద ఇచ్చే సొమ్ము ముష్టిలా కన్పిస్తే అది అన్నదాతలను అవమానించినట్లు కాదా..? కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుబేరుల మొండి బకాయిలు పదమూడు లక్షల కోట్లు మాఫీ చేసింది. కానీ రైతుల రుణమాఫీ పట్ల పిల్లిగంతులు వేస్తుంది. ఇకపోతే భారత రైతు సగటు ఆదాయం రోజుకు రూ.277లు అని ఇటీవల ఒక సర్వే తెలిపింది. ఈ నామమాత్ర ఆదాయంతో కుటుంబాన్ని రైతు పోషించగలడా? పిల్లల్ని చదివించుకోగలడా? ఆలోచించాలి. 'వాస్తవానికి భారతదేశంలో రైతే రాజు కానీ అతడ్ని మనం బానిసగా మార్చాం' అని మహాత్మాగాంధీ ఏనాడో చెప్పిన మాటలు నిజం కాదా?

పాలకపార్టీలకు ప్రజానుకూలమైన ఏ సిద్ధాంతం లేకుండా పదవీవ్యామోహ రాజకీయాలే పరమార్థం అయినప్పుడు రైతుప్రాణం శ్రేయస్సుకన్నా రైతుల ఓట్లే మిన్న అన్న రాజకీయం ముందుకొస్తున్నది. అప్పుడు రైతు ఆత్మహత్యలన్నీ ఈ పాలనా వ్యవస్థ చేస్తున్న హత్యలగానే భావించడంలో తప్పేముంది? కాగా, ఇప్పుడు మన భారత రైతుపై కార్పొరేట్ పడగనీడ దట్టంగా కమ్ముకుంటున్నది. ఫలితంగా మూడుకోట్ల మంది వ్యవసాయాన్ని వీడి ఉపాధికరువై ఇతర రంగాలకు వలసపోయారు. కార్పొరేట్లకు అనుగుణంగా మూడు నల్లచట్టాలు మోడీ ప్రభుత్వం కరోనా కాలంలో అకస్మాత్తుగా తీసుకువస్తే, వాటికి వ్యతిరేకంగా ఏడాదిపాటు ఢిల్లీలో సమరశీల కిసాన్ ఉద్యమం నడవడం, 750మంది రైతులు బలికావడం తెలిసిందే కదా! ప్రస్తుతం మన రైతుల్లో నూటికి 86మంది సన్నా, చిన్నకారు రైతులు, మాగాణి-మెట్ట ఏదైనా 10 ఎకరాల్లోపే సాగు చేస్తుంటారు. వీరిలో సింహభాగం కౌలురైతులే. ఈ చిన్న కమతాల భూమి యంత్రీకరణ సాగుకు ఇప్పుడు అడ్డుగా ఉన్నద నేది కార్పొరేట్ యజమానుల వాదన. వ్యవసాయంలో యాంత్రీకరణ అమెరికలో 95శాతం, బ్రెజిల్‌లో 75శాతం, చైనాలో 60శాతం ఉంటే. మన దేశంలో 47శాతం మాత్రమేనని వారు వాపోతున్నారు.

ఇంతదాడి జరుగుతున్నా ఇప్పటికీ భారత ప్రజానీకం 55శాతం మంది వ్యవసాయరంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.యాంత్రీకరణలో భాగంగా డ్రోన్‌లు, రోబోల పనివిధానం మన వ్యవసాయంలో కూడా ప్రవేశించింది కాదనలేం.కానీ ఆకాశాన్ని అంటే ఈ యాంత్రీకరణ ఖర్చులను మన చిన్నరైతు అందుకోలేడు. పైగా యాంత్రీకరణ వలన అనూహ్యంగా పెరిగే నిరుద్యోగాన్ని అంచనా వేయడంలోనూ, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంలోనూ పాలకులు శ్రద్ధచూపడం లేదు. ఎందుకంటే వారి దృష్టి అంతా కార్పొరేట్ రంగంపైనే. ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ల నుండి పాలక పార్టీలకు భారీ ఫండ్ సమకూరుతుంది మరి. ఈ కారణంగా ఒకనాడు వ్యవసాయంతో స్వయం సంపూర్ణ గ్రామీణ వ్యవస్థగా భాసిల్లిన పల్లెలు శిథిలావస్థకు చేరుకుంటాయి. రైతేరాజు అనుకునే అన్నదాత తన భూమిపైనే బానిసగానో అనాధగానో మున్ముందు మారే పరిస్థితి ఏర్పడటం పట్ల ఆర్థికవేత్తలతో పాటు సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నది.

# పెరిగిపోతున్న విద్యుత్ భారాలు



ఏటేటా విద్యుత్ చార్జీల పెంపుదల, ఆ పెంపుదల భారాలకు మించి ట్రూఅప్ భారాల పెరుగుదల, ఇతర రూపాలలో అదనపు భారాల విధింపు సంస్కరణల కింద ప్రామాణిక ప్రక్రియగా కొనసాగుతున్నాయి. సంస్కరణల పేరుతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలు దీనిని తీవ్రతరం చేస్తున్నాయి. కేంద్రం ఆదేశాలకు తలొగ్గుతూ, ఆ విధానాలను అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. చట్టరీత్యా కేంద్ర, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్లకు ఉన్నపాటి అధికారాలు, బాధ్యతలను కూడా వమ్ము చేస్తూ, మోడీ ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలు ఈ విధానాల అమలుకు మార్గాన్ని సుగమం చేసే ఉపకరణాలుగా కమిషన్లను మారుస్తున్నాయి. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో విద్యుత్ భారాలకు, ప్రజావ్యతిరేక, ప్రైవేటీకరణ సంస్కరణలకు, విధానాలకు వ్యతిరేకంగా వంద రోజుల పాటు జరిగిన చరిత్రాత్మక ప్రజాపోరాటం పూర్వరంగంలో నెలకొన్న పరిస్థితికన్నా మరింత తీవ్రమైన పరిస్థితులు నేడు విద్యుత్ రంగంలో నెలకొంటున్నాయి. 2000 సంవత్సరంలో 100 రోజుల పాటు జరిగిన విద్యుత్ పోరాటంలో 25 వేల మందికి పైగా జైళ్ళ పాలయ్యారు. ఆ ఏడాది ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసు కాల్పులలో ముగ్గురు యువకులు చనిపోగా, అనేక మంది గాయపడ్డారు. ఎంత మొండి బండ ప్రభుత్వాలైనా సంఘటిత ప్రజా బలం ముందు తలొగ్గక తప్పదని...ఆ విద్యుత్ పోరాటం, ఢిల్లీలో దాదాపు ఏడాది పాటు జరిగిన రైతాంగ పోరాటం రుజువు చేశాయి.

త్రైమాసిక ప్రాతిపదికన ఇంధన, విద్యుత్ కొనుగోలు వ్యయం సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) కింద 2021-22 సంవత్సరానికి రూ.3082.99 కోట్ల మొత్తాన్ని వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు అనుమతిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఎపిఇఆర్‌సి) గత మార్చి మొదటి తేదీన ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం డిస్కామ్‌లు వినియోగదారుల నుండి ఆ మొత్తాన్ని గత ఏప్రిల్ నుండి వసూలు చేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగిశాక, డిస్కామ్‌లు ఎఫ్‌పిపిసిఎ కింద క్లెయిమ్‌లను తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ మాసాంతానికి కమిషన్‌కు సమర్పించాలి. వాటిపై కమిషన్ విచారణ జరిపి నిర్ణయిస్తుంది. 2022-23 సంవత్సరానికి డిస్కామ్‌లు రూ.7200 కోట్ల మేరకు ఎఫ్‌పిపిసిఎ కింద ట్రూఅప్ కోరుతూ కమిషన్‌కు పిటిషన్లు సమర్పించాయి. కమిషన్ నిబంధనల ప్రకారమే వాటిపై బహిరంగ విచారణ జరిపి సెప్టెంబరు మాసాంతానికి గాని, అంతకు ముందుగా గాని కమిషన్ ఉత్తర్వు జారీ చేయాల్సి ఉంది. ఈ క్లెయిమ్‌లలో కమిషన్ అనుమతించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించకపోతే, ఆ మొత్తం భారం వినియోగదారులపై పడుతుంది.

ఎఫ్‌పిపిసిఎ కింద ఏటా తన అనుమతి లేకుండా నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు విద్యుత్ పంపిణీ కంపెనీలకు ఎపిఇఆర్‌సి అనుమతిస్తూ గత మార్చి 29న జారీ చేసిన ఎఫ్‌పిపిసిఎ రెగ్యులేషన్ 2023-24 నుండి అమలులోకి వచ్చింది. ఆ విధంగా ఏటా వేలాది కోట్ల రూపాయల మొత్తాన్ని కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా డిస్కామ్‌లు వినియోగదారుల నుండి వసూలు చేసుకునేందుకు మార్గం సుగమం అయింది. 2023-24 సంవత్సరానికి డిస్కామ్‌లు 67890 మి.యూ. మేరకు విద్యుత్ విక్రయాలు చేసేందుకు కమిషన్ చార్జీల ఉత్తర్వులో ఆమోదం తెలిపింది. అంటే, నెలకు యూనిట్‌కు 40 పైసల చొప్పున డిస్కామ్‌లు కమిషన్ ముందస్తు అనుమతి లేకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2715.60 కోట్ల మేరకు వినియోగదారుల నుండి ఎఫ్‌పిపిసిఎ కింద వసూలు చేసుకోవచ్చు. కమిషన్ బహిరంగ విచారణ జరిపి, నిర్ణయించిన చార్జీలను డిస్కామ్‌లు వసూలు చేసుకొంటుండగా, ఎఫ్‌పిపిసిఎ కింద డిస్కామ్‌లు చార్జీల పెంపుదల భారం కన్నా కొన్ని రెట్లు అధిక మొత్తాలను వినియోగదారుల నుండి ఏడాది పాటు వసూలు చేసుకున్న తరువాత కమిషన్ విచారణ జరిపి ఉత్తర్వు ఇవ్వటం నియంత్రణ ప్రక్రియను తలకిందులు చేయటమే. ఈ అడ్డదిడ్డం ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలకు అనుగుణంగా జరిగినదే. ఈ ఉత్తర్వు కింద డిస్కామ్‌లు నెలనెలా వసూలు చేస్తున్న ఎఫ్‌పిపిసిఎ మొత్తానికి సంబంధించిన వివరాలపై కమిషన్‌కు నెలవారి నివేదికలను సమర్పించాలి. వాటి వెబ్‌సైట్లలో ఆ వివరాలను చూపాలి. అయిదవ నియంత్రణ కాలానికి (2024-25 నుండి 2028-29 వరకు) విద్యుత్ అవసరం అంచనాలు, విద్యుత్ కొనుగోలు, వనరులు, పెట్టుబడుల ప్రణాళికలు, రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై, ఆరవ నియంత్రణ కాలానికి (2029-30 నుండి 2033-34 వరకు) సూచనప్రాయంగా ఈ ప్రణాళికలను ఎ.పి ట్రాన్స్‌కో, డిస్కామ్‌లు కమిషన్‌కు సమర్పించాయి. సాధ్యమైనంత తక్కువ వ్యయంతో వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ని నిలకడగా సరఫరా చేయటం, హెచ్చుతగ్గులతో రోజువారీ, సీజన్ వారీగా మారుతుండే డిమాండుకు అనుగుణంగా వివిధ రకాల విద్యుత్ మిశ్రమ సాంకేతికంగా సాధ్యమైనంత సమతూకంలో ఉండేటట్లు, మిగులు విద్యుత్ సాంకేతికంగా నివారించలేని మేరకు పరిమితమయ్యేటట్లు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) చేసుకొనటం, విద్యుత్ ప్రమాదాల నివారణకు, భద్రతతో సహా ప్రసార, పంపిణీ వ్యవస్థల నిమిత్తం వివేకవంతమైన వ్యయంతో సంబంధిత పనులను సకాలంలో పూర్తిచేయటం ఈ ప్రణాళికల లక్ష్యం. ఉత్పత్తి నుంచి, వినియోగదారులకు సరఫరా చేసేవరకు అయ్యే మొత్తం వ్యయంలో దాదాపు 80 శాతం దాకా విద్యుత్ కొనుగోలు నిమిత్తమే అవుతున్నది. అందువల్ల, విద్యుత్ అవసరం అంచనాలు, పిపిఎలను చేసుకోవటం ఆ లక్ష్యాలకు అనుగుణంగా లేకపోవటం విద్యుత్ భారాల పెరుగుదలకు, ట్రూ అప్ భారాలకు కొన్ని ప్రధాన కారణాలు అవుతున్నాయి.

విద్యుత్ స్థాపక సామర్థ్యం 2024-25లో 19660.92 మెగావాట్ల నుండి 2028-29లో 30529.78 మెగావాట్లకు పెరుగుతుందని డిస్కామ్‌లు తాజా అంచనాలలో చూపాయి. అయినా కూడా వచ్చే అయిదేళ్ళలో విద్యుత్ కొరత, సాయంత్రం పీక్ సమయాలలో (సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు) ఉంటుందని అంచనాలు చూపాయి. పగటిపూట (ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు) అయిదవ నియంత్రణా కాలం మొదటి, చివరి సంవత్సరాలలో వరుసగా 324 మె.వా., 428 మె.వా. కొరత ఉంటుందని, మిగిలిన మూడు సంవత్సరాలలో 449 మె.వా. నుండి 1479 మె.వా. వరకు మిగులు ఉంటుందని అంచనాలు చూపాయి. అయిదవ నియంత్రణా కాలంలో అమలవుతాయని తాము పరిగణనలోకి తీసుకున్న ప్రాజెక్టులు మినహా, "వివిధ సంస్థలు" కొత్తగా ప్రాజెక్టులు నెలకొల్పే అవకాశం కన్పించటం లేదని డిస్కామ్‌లు పేర్కొన్నాయి. అదే సమయంలో, తక్కువ ఖర్చుతో "కొత్త ప్లాంట్ల" నుండి తాము విద్యుత్ కొనుగోలు చేయగలటంపై కొంత స్పష్టత" రాగానే అందుకు అనుమతి కోసం కమిషన్ దృష్టికి తెస్తామని డిస్కామ్‌లు పేర్కొన్నాయి. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు పునరుత్పత్తి అయ్యే (ఆర్.ఇ) మిశ్రమ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్రాజెక్టుల వంటి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు, అధ్యయనం చేస్తున్నట్లు డిస్కామ్‌లు వివరించాయి. రాష్ట్రంలో ఆశ్రిత పెట్టుబడిదారులకు ఇలాంటి ప్రాజెక్టులను నెలకొల్పేందుకు వీలు కల్పించి, అనుమతులను ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చింది. వాటి నుండి ఏ పద్ధతిలో, ఎంత వ్యయంతో, ఏ సమయాలలో విద్యుత్ సరఫరాకు, కొనుగోలుకు అవకాశాలుంటాయనే దానిపై రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు ఇంకా స్పష్టత లేదు. డిస్కామ్‌లకు వచ్చే స్పష్టతతో, పర్యవసానాలతో నిమిత్తం లేకుండా, ప్రభుత్వ ఆదేశాల మేరకు అవి ఇలాంటి ఆశ్రిత పెట్టుబడిదారుల ప్రాజెక్టుల నుండి విద్యుత్ కొనుగోలుకు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకుంటాయని అనుభవం నిర్ధారిస్తున్నది.

అవసరాలతో నిమిత్తం లేకుండా ఆర్.ఇ విద్యుత్తును మితిమీరి కొనుగోలు చేసేందుకు చేసుకున్న పిపిఎల వల్ల తలెత్తిన, తలెత్తనున్న సాంకేతిక, ఆర్థికపరమైన సమస్యలను, తమకు అదనపు వ్యయం భారం అయ్యే అంశాలను డిస్కామ్‌లు పై ప్రణాళికలపై మేము లేవనెత్తిన అంశాలకు ఇచ్చిన సమాధానాలలో పునరుద్ఘాటించాయి. అయినా కూడా, కేంద్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం అయిదవ నియంత్రణా కాలంలో కూడా భారీగా ఆర్.ఇ విద్యుత్ కొనుగోలు చేస్తామని డిస్కామ్‌లు ప్రతిపాదించాయి. మొత్తం విద్యుత్ వినియోగంలో కొనితీరాల్సిన పునరుత్పత్తి అయ్యే విద్యుత్ వచ్చే అయిదేళ్ళలో ఏటా 27.41 శాతం నుండి అత్యధికంగా 38.16 శాతం మేరకు చేరుతుందని భావిస్తున్నట్లు డిస్కామ్‌లు పేర్కొన్నాయి. దీని వల్ల తలెత్తే సమస్యలు, నష్టాలు తీవ్రమైతే ఏమి చేయాలనే దానిపై, డిమాండును తీర్చేందుకు అవసరమైన విద్యుత్ మిశ్రమం ఎలా సాధ్యమవుతుందనే దానిపై డిస్కామ్‌లు స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. ఆ విద్యుత్ కొనుగోలు అంత విపరీతంగా పెరిగితే, అవి పునరుద్ఘాటించిన సమస్యలు, నష్టాలు, భారాలు కూడా పెరుగుతాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో ముగుస్తున్న నాల్గవ నియంత్రణా కాలానికి కమిషన్ ఆమోదించిన పై ప్రణాళికల అమలు తీరుతెన్నులపై డిస్కామ్‌లు సమగ్రంగా విశ్లేషణ చేసి, ఆ అనుభవాలను, అవసరమైన ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి నియంత్రణా కాలానికి వాస్తవిక ప్రతిపాదనలు చేయాల్సిన అవసరాన్ని కమిషన్‌కు సమర్పించిన అభ్యంతరాలు, సూచనలలో వివరించాము. కమిషన్ ఆదేశం మేరకు ఆ వివరాలను కమిషన్‌కు సమర్పించినట్లు డిస్కామ్‌లు సమాధానమిచ్చాయి. ఆ వివరాలను అవి అభ్యంతరదారులకు పంపలేదు. కమిషన్, డిస్కామ్‌ల వెబ్‌సైట్లలో కూడా వాటిని చూపలేదు. భారీగా అక్రమాలు జరిగాయని తీవ్ర విమర్శలు, ఆరోపణలు వచ్చిన ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల వ్యవహారానికి సంబంధించిన వివరాలను, ముఖ్యంగా ఒక్కో మీటరును ఎంత రేటుకు కొనుగోలు చేస్తున్నది, వాటి నిర్వహణకు ఏడాదికి ఎంత చెల్లించనున్నదీ వెల్లడించకుండా డిస్కామ్‌లు దాటవేశాయి. ఈ నెల 19న కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో అభ్యంతరదారులు గట్టిగా నిలదీశాక, కమిషన్ ప్రశ్నించాక ఆ వివరాలను అభ్యంతరదారులకు అందజేసేందుకు డిస్కామ్‌లు, ట్రాన్స్‌కో అంగీకరించాయి. వారం రోజులలో ఆ సమాచారాన్ని అందించాలని, ఆ తరువాత రెండు వారాలలో అభ్యంతరదారులు తదుపరి నివేదనలను పంపవచ్చునని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి ప్రకటించారు.విద్యుత్‌కు కొరత ఏర్పడుతుందని ప్రతిపాదించటం ప్రణాళికా విధానం ఎలా అవుతుందని అభ్యంతరదారులు విచారణలో విమర్శించారు. అవసరమైన విద్యుత్ సేకరణకు ముందుగానే ఎందుకు ప్రణాళికను రూపొందించలేదని కమిషన్ ఛైర్మన్ డిస్కామ్‌లను ప్రశ్నించారు. కొరత ఉండే విధంగా ఈ ప్రణాళికలను కమిషన్ ఖరారు చేయజాలదని ఆయన స్పష్టం చేశారు. మూడు మాసాలలో ప్రణాళిక ఖరారుకు అవసరమైన సమాచారం సమర్పిస్తామని డిస్కామ్‌ల ప్రతినిధి కమిషన్‌కు నివేదించారు. డిస్కామ్‌లు అందజేసే అదనపు సమాచారంపై కూడా బహిరంగ విచారణ జరపాల్సిన అవసరం ఉంది. భారీ విద్యుత్ భారాలు పొంచి వున్నాయి. వినియోగదారులారా బహుపరాక్!

# నుహ్‌లో హింస, విధ్వంసం వెనుక ...

హింస మొదలైనప్పుడు, అధికారులు తగిన రీతిలో స్పందించకపోవడం వల్లే పరిస్థితులు ఇంత దూరం వచ్చాయనే అభిప్రాయాన్ని స్థానికులు వెలిబుచ్చారు. హింసను నివారించడంలో అధికారుల వైఫల్యం గురించి మాట్లాడుతూ, మహిళా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను చుట్టుముట్టిన మూకల నుండి ఆమెను రక్షించడంలో తాను సహకరించానని సీనియర్ న్యాయవాది రంజన్ చౌదరి అన్నారు. ఆమెను బయటకు తీసుకురావడానికి, రక్షణగా ఉండటానికి పోలీసులు నిరాకరించారు. ప్రచారంలో ఉన్న వీడియోలను పరిశీలించి, వాటిలో బహిరంగ బెదిరింపులకు దిగిన వారికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నుహ్ అడిషనల్ ఎస్పీ ఉషా కుందూకు చేసిన అభ్యర్థనలను వారు పట్టించుకోలేదని చౌదరి అన్నారు.హర్యానా లోని నుహ్ కు, ఢిల్లీ నుండి గంట ప్రయాణం. ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న నుహ్ జిల్లాలో, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత ఎక్కువ. ఈ ప్రాంతానికి మత ఉద్రిక్తతల చరిత్ర ఉంది. జులై 31న కూడా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ధ్వంసమైన వాహనాలు, దగ్ధమైన దుకాణాలు భయోత్పాతాన్ని గుర్తుచేస్తాయి.ఇద్దరు హోమ్ గార్డులు, నలుగురు పౌరులు మొత్తం ఆరుగురు ఈ ఘర్షణల్లో చనిపోయారు. ఘర్షణల వార్తలు పల్వాల్, సోహ్నాతో పాటుగా నుహ్ కు పొరుగున వున్న గురుగ్రామ్, ఇతర ప్రాంతాల్లోనూ విన్పించాయి. గురుగ్రామ్ నడిబొడ్డున ఒక మసీదును దగ్ధం చేశారు. సెప్టెంబర్ నెలలో ఢిల్లీలో జరిగే జి-20 దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని దృష్టిలో ఉంచుకొని దేశ రాజధాని ప్రాంతంలో, నుహ్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. పోలీసులు పెద్ద ఎత్తున ముస్లిం యువకుల్ని కట్టడి చేస్తూ చర్యలు చేపట్టి, మైనర్లను కూడా నిర్బంధించసాగారని స్థానిక ముస్లింలు ఆరోపించారు. ఆగస్టు 3వ తేదీ వరకు హింసకు సంబంధం ఉందన్న పేరుతో 176 మందిని అరెస్ట్ చేసి, 90 మందిని నిర్బంధించి, 93 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

పోలీసుల సమాచారం ప్రకారం, విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) నిర్వహించిన బ్రిజ్ మండల్ జలాభిషేక్ యాత్ర, శివాలయం నుండి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖేద్లా మోడ్ దగ్గరకు చేరినపుడు ఒక మతానికి చెందిన యువకులు ఆ యాత్ర పైన రాళ్ళు రువ్వడంతో సమస్య మొదలైంది. వాడి వేడి మాటలతో మొదలైన ఘర్షణ రాళ్ళ వర్షంగా మారిందని స్థానికులు అంటున్నారు. సామాజిక మాధ్యమంలో వచ్చిన వీడియోల్లో ఇరువర్గాల వారు కత్తులు, ఇనుప రాడ్లు, కర్రలు, తుపాకుల్లాంటి మారణాయుధాలతో కనిపించారు. యాత్రలో భాగస్వాములైన వందలాది మంది శివాలయంలో తలదాచుకున్నారు, తరువాత పోలీసులు వారిని బయటకు తీసుకొచ్చారు. ఆ వెంటనే సామాజిక మాధ్యమాల్లో, ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న నుహ్ లాంటి ప్రాంతాల్లో హిందువులకు రక్షణ లేదని, హిందూత్వ సంస్థల సభ్యులు కథనాలను వ్యాప్తి చెయ్యనారంభించారు. పోలీసులు పహారా కాస్తున్నప్పటికీ, ఆ రాత్రి గురుగ్రామ్ సెక్టార్57 లోని అంజుమన్ జమా మసీద్‌కు డిప్యూటీ ఇమామ్‌గా ఉన్న హఫీజ్ సాద్, మూక దాడిలో చనిపోయాడు. బీహార్ లోని సితా మర్హీకి చెందిన అతడు సంవత్సరం క్రితమే అక్కడికి వచ్చాడు. స్థానికుల కథనం ప్రకారం, అర్ధరాత్రి సమయంలో సాయుధ మూక మసీదుపై దాడి చేసి, నిప్పంటించింది. సాద్ సుమారు రాత్రి 2 గంటల సమయంలో చనిపోయాడని అతని సోదరుడు షాదాబ్ చెప్తున్నాడు. రాత్రి 11.30 గంటలకు సాద్ తన అక్కకు ఫోన్ చేస్తే, ఆమె బీహార్ తిరిగి వచ్చేయమని చెప్పగా, మసీదుకు రక్షణగా చుట్టూ పోలీసులు ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని చెప్పాడు. దాడిలో ఛాతీపై అనేక కత్తిపోట్లు పొడవడంతో చనిపోయాడని షాదాబ్ చెప్పాడు. మసీదులో ఉన్న మరో వ్యక్తిని కూడా తీవ్రంగా కొట్టి గాయపరిచారు. అతనింకా ఐసియూ లోనే ఉన్నాడు. నేరస్తులను గుర్తించే పనిలో ఉన్నామని, ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులంటున్నారు.

ఈ హింసకు ప్రధాన ఉత్ప్రేరకంగా రెండు వీడియోలు పని చేసినట్లు కనిపిస్తోంది. ఒకటి, ఇద్దరు ముస్లింలను చంపిన నేరంలో ప్రధాన నిందితుడు, పరారీలో వున్న గోరక్షక దళ సభ్యుడైన మోనూ మనేసార్ వాట్సప్ ద్వారా పంపిన వీడియో. మరొకటి ఫరీదాబాద్ గోరక్షక బజరంగ్ ఫోర్స్ యూనిట్ ఇన్చార్జ్ బిట్టూ బజరంగీ జులై 31 ఉదయం 11 గంటలకు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన లైవ్ వీడియో. విహెచ్‌పి యాత్రలో మోనూ మనేసార్ పాల్గొంటున్న ఉద్దేశ్యాన్ని బిట్టూ ఆ వీడియోలో చెప్పాడు. "నేను మీకు (ముస్లింలకు) ముందుగానే చెప్తున్నాను. మీ బావ గారు (మోనూ మనేసార్) ఇక్కడ సందర్శనకు వస్తున్నాడు. మేం మళ్ళీ మీకు చెప్పలేదని అనొద్దు. ఆయన కోసం పూలు, పూలదండలతో సిద్ధంగా ఉండండి" అని బిట్టూ బజరంగీ ఆ వీడియో ద్వారా చెప్పాడు.మోనూ మనేసార్ హర్యానాలో స్వయం ప్రకటిత గోరక్షకుడు. ఆవుల్ని దొంగ రవాణా చేస్తున్నారన్న అనుమానంతో ఫిబ్రవరి 16వ తేదీన బజరంగ్‌దళ్ సభ్యులు నాసిర్, జునైద్‌లను కిడ్నాప్ చేసి, హత్య చేసిన నేరాల్లో మోనూ ప్రధాన నిందితుడు. కారు లోకి ఎక్కించి, సజీవ దహనం చేయడానికి ముందు వారిని అనాగరికంగా కొట్టారు. వారిరువురూ రాజస్థాన్ లోని గోపాల్‌గఢ్ గ్రామానికి చెందిన వారు. నాసిర్, జునైద్‌లను హత్య చేసినందుకు మోనూపై మే నెలలో రాజస్థాన్ పోలీసులు కేసు మోపారు.

కానీ, అతన్ని పట్టుకోలేక పోయారు. రాజస్థాన్‌లో కొన్ని ప్రాంతాలకు విస్తరించిన మేవత్‌లో ఈ కేసు ఒక సున్నితమైన సమస్యగా మిగిలింది. నుహ్ ను సందర్శించాలన్న మోనూ నిర్ణయంతో ఆగ్రహించిన కొందరు ముస్లిం యువకులను (బిట్టూ సవాల్‌కు ప్రతిస్పందనగా) ఎదురు దాడి చేయడానికి సిద్ధంగా ఉండేట్లు ఉసిగొల్పారు. "సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేసినపుడు, ఆ ప్రాంత ప్రజల మానసిక స్థితి పూర్తిగా మారిపోయింది. జునైద్, నాసిర్‌ల హత్య కేసులో మోనూ నిందితుడు. ప్రజలు భావోద్వేగాలకు లోనయ్యారు. అయితే అక్కడ ఏమీ జరగనట్టు, మోనూ, నుహ్ సందర్శిస్తానని చెప్పాడు" అని ఉలామా-ఈ-హింద్ సభ్యుడు ముఫ్తీ సలీం చెప్పాడు. ఆగస్ట్ 1వ తేదీన విహెచ్‌పి, బజరంగ్‌దళ్, జమైత్ ఉలామా-ఈ-హింద్ ప్రతినిధులు పాల్గొన్న శాంతి సమావేశానికి ఇతను కూడా హాజరయ్యాడు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగడంతో శాంతి సమావేశం వల్ల ఫలితం లేకుండా పోయింది. ముస్లిం యువకులను కోపోద్రిక్తులను చేసి, వారు ప్రతిస్పందించేలా చేయాలనే ఉద్దేశం లేనట్లయితే నాసిర్, జునైద్‌ల హత్యా నేరంలో నిందితుడైన మోనూను ఇక్కడికెందుకు ఆహ్వానించాలని-గాంధీగ్రామ్ నివాసి, నుహ్ లో టీ కొట్టు నిర్వాహకుడు అయిన మహమ్మద్ అయూబ్ అంటున్నాడు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఘర్షణలు సృష్టించాలనే ఉద్దేశ్యం విహెచ్‌పికి ఉందని అదే ప్రాంత నివాసి మౌజ్‌ఖాన్ అభిప్రాయపడుతున్నాడు. బిజెపి హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకుపోయే లక్ష్యంతోనే ముస్లింలు అధిక సంఖ్యలో ఉండే ప్రాంతాల్లో ఇలాంటి ఘర్షణల్ని సృష్టించి, హిందువులు ప్రమాదంలో ఉన్నారనే కథనాలను వ్యాపింప చేస్తున్నారని ఆయన అన్నాడు. వచ్చే సంవత్సరం జరగబోయే సాధారణ ఎన్నికలు, హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో హిందువుల మద్దతు పొందే లక్ష్యంతోనే మేవాత్ ప్రాంతంలో మత ఉద్రిక్తతలు సృష్టించే ప్రణాళికను బిజెపి రచించిందని-శాంతి సమావేశ భాగస్వామి, స్వరాజ్ ఇండియా పార్టీ నాయకుడు యోగేంద్ర యాదవ్ అంటున్నారు. వీడియోల ద్వారా హింసను ప్రేరేపించిన బజరంగ్‌దళ్ సభ్యులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.హింస మొదలైనప్పుడు, అధికారులు తగిన రీతిలో స్పందించకపోవడం వల్లే పరిస్థితులు ఇంత దూరం వచ్చాయనే అభిప్రాయాన్ని స్థానికులు వెలిబుచ్చారు. హింసను నివారించడంలో అధికారుల వైఫల్యం గురించి మాట్లాడుతూ, మహిళా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను చుట్టుముట్టిన మూకల నుండి ఆమెను రక్షించడంలో తాను సహకరించానని సీనియర్ న్యాయవాది రంజన్ చౌదరి అన్నారు. ఆమెను బయటకు తీసుకురావడానికి, రక్షణగా ఉండటానికి పోలీసులు నిరాకరించారు. ప్రచారంలో ఉన్న వీడియోలను పరిశీలించి, వాటిలో బహిరంగ బెదిరింపులకు దిగిన వారికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నుహ్ అడిషనల్ ఎస్పీ ఉషా కుందూకు చేసిన అభ్యర్థనలను వారు పట్టించుకోలేదని చౌదరి అన్నారు.

సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియోలు ఇంకా చక్కర్లు కొడుతున్నాయి కాబట్టి అధికార యంత్రాంగానికి చర్యలు తీసుకునే ఉద్దేశం లేదనేది స్పష్టం అవుతుంది. సామాజిక మాధ్యమాల్లో బెదిరింపులకు గురిచేస్తున్న పోస్టులను తీసివేయలేదు, ఇబ్బందులకు గురిచేస్తున్న వారిని ముందు జాగ్రత్త చర్యగా నిర్బంధంలోకి తీసుకోలేదని విమర్శకులు అంటున్నారు. హింస చెలరేగిన తరువాత మాత్రమే ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసి, దానిని ఆగస్టు 5 వరకు పొడిగించింది. ఈ క్రమంలో, పరిస్థితిని చక్కదిద్దడంలో అధికారుల తీరుపై బిజెపి పాలకపక్ష సభ్యులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

# వ్యాపారం

## మీ సిబిల్ స్కోర్ సూపర్ ఫాస్ట్‌గా పెరగాలంటే.. ఈ సింపుల్ టిప్స్ పాటించండి చాలు..

# ఇక లోన్ దరఖాస్తు రిజెక్ట్ కాదు..

లోన్లు సులభంగా మంజూరు కావాలంటే మీ సిబిల్ స్కోర్ తప్పనిసరిగా 750కి పైగా ఉండాలి. అంతకన్నా తక్కువ ఉంటే ఇబ్బంది తప్పదు. సాధారణంగా ఈ సిబిల్ స్కోర్ 300 నుంచి 900 మధ్య ఉంటుంది. దీనిలో ఎంత ఎక్కువ ఉంటే అంత మంచిది. ఒకవేళ మీ సిబిల్ స్కోర్ చాలా తక్కువ ఉంటే అందుకుగల కారణం ఏమిటి? సిబిల్ స్కోర్ పెంచుకునేందుకు పాటించవలసిన టిప్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మీకు అత్యవసరంగా డబ్బు అవసరం అయ్యి ఏదైనా పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేశారనుకోండి.. ఫైనాన్షియర్లు తప్పనిసరిగా తనిఖీ చేసేది మీ క్రెడిట్ హిస్టరీ. అదేనండి సిబిల్/క్రెడిట్ స్కోర్. ఇది బాగా ఉంటే మీకు సులభంగా లోన్ మంజూరు అవుతుంది. అలా కానిపక్షంలో మీ లోన్ దరఖాస్తు తిరస్కరణకు గురవుతుంది. లోన్లు సులభంగా మంజూరు కావాలంటే మీ సిబిల్ స్కోర్ తప్పనిసరిగా 750కి పైగా ఉండాలి. అంతకన్న తక్కువ ఉంటే ఇబ్బంది తప్పదు. సాధారణంగా ఈ సిబిల్ స్కోర్ 300 నుంచి 900 మధ్య ఉంటుంది. దీనిలో ఎంత ఎక్కువ ఉంటే అంత మంచిది. ఒకవేళ మీ సిబిల్ స్కోర్ చాలా తక్కువ ఉంటే అందుకుగల కారణం ఏమిటి? సిబిల్ స్కోర్ పెంచుకునేందుకు పాటించవలసిన టిప్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

తక్కువ సిబిల్ స్కోర్ ఉండటానికి కారణాలివి..


ఆలస్య చెల్లింపులు లేదా డిఫాల్ట్‌లు: ఇప్పటికే మీరు తీసుకున్న లోన్ల చెల్లింపులు ఆలస్యమవడం, లేదా లోన్ డిఫాల్ట్‌ను కోల్పోవడం వల్ల మీ స్కోర్ తగ్గుతుంది.

అధిక క్రెడిట్ వినియోగం: మీరు క్రెడిట్ కార్డు వాడుతూ ఉంటే.. కార్డుపై ఉన్న పూర్తి క్రెడిట్ లిమిట్ ని వాడేస్తూ ఉండటం. ఇది మీ ఆర్థిక ఇబ్బందులను తెలియజేస్తుంది.పరిమిత క్రెడిట్ చరిత్ర: మీరు లోన్లు తక్కువ తీసుకున్నా లేక అస్సలు తీసుకోకపోయిన సిబిల్ స్కోర్ తక్కువ అవుతుంది.

క్రెడిట్ రకాల మిక్స్: రుణాలు, కార్డ్‌లలో విభిన్న క్రెడిట్ వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది.బహుళ రుణ దరఖాస్తులు: తరచుగా దరఖాస్తు చేయడం వల్ల ఆర్థిక స్థిరత్వం/బాధపై ప్రశ్నలు తలెత్తుతాయి.

పబ్లిక్ రికార్డ్‌లు, ప్రతికూలతలు: దివాలా, పన్ను సమస్యలు స్కోర్‌లకు హాని చేస్తాయి.లోన్ సెటిల్‌మెంట్‌లు: సెటిల్‌మెంట్‌లు మీ స్కోర్‌పై ప్రభావం చూపుతాయి.తరచుగా బ్యాలెన్స్ బదిలీలు: బదిలీ అనేది కొన్ని రకాల ఆర్థిక ఇబ్బందులను సూచిస్తుంది. ఇది మీ క్రెడిట్ స్కోర్ పై ప్రభావం చూపుతుంది.

భౌగోళిక స్థానం: నివాసం/పని స్థలం స్కోర్‌కు హాని కలిగించవచ్చు లేదా సహాయపడవచ్చు కూడా.వీటితో పాటు వ్యక్తిగత పరిస్థితులు, ఉపయోగించిన క్రెడిట్ స్కోరింగ్ మోడల్ వంటివి కూడా మీ క్రెడిట్ స్కోర్ పై ప్రభావం చూపుతాయి. మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచడానికి, సకాలంలో చెల్లింపులు చేయడం, క్రెడిట్ వినియోగాన్ని తగ్గించడం, విభిన్న క్రెడిట్ మిశ్రమాన్ని నిర్వహించడం మీ క్రెడిట్ నివేదికలో ఏవైనా లోపాలను పరిష్కరించడం వంటి వాటిపై దృష్టి సారించాలని నిపుణులు చెబుతున్నారు.




## ఆదాయపు పన్ను వాపసు ఇంకా అందలేదా? ఈ మొత్తం ఎందుకు నిలిచిపోయిందో తెలుసుకోండి




ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేసిన తర్వాత మీరు ఐటీఆర్ ఇ-వెరిఫికేషన్‌ను పొందడం అవసరం. ఇ-ధృవీకరణ ప్రక్రియ పూర్తి కాకపోతే మీ ఐటీఆర్ చెల్లదు. అంటే మీరు రెండు సార్లు ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే వాపసు అందుకునే అవకాశం ఉండదు. ఐటీఆర్ వాపసు మీకు ఇంకా జారీ చేయబడలేదు. ఐటీఆర్ ఫైల్ చేసి చాలా కాలం గడిచినట్లయితే, అనేక కారణాల వల్ల దాని డబ్బు నిలిచిపోవచ్చు. అయితే ముందు మీరు మీ స్థితిని తనిఖీ చేయాలి..

ఆదాయపు పన్ను విషయంలో పలు నిబంధనలు మారిపోతున్నాయి. పన్ను చెల్లింపు దారులు ఎప్పటికప్పుడు మారిన రూల్స్‌ను తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశంలో ఎంతో మంది ఆదాయపు పన్ను చెల్లింపులు చేస్తుంటారు. అలాంటి వారు పన్ను రిటర్న్ దాఖలు చేయడం కూడా చాలా ముఖ్యం. ఆదాయపు పన్ను రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు దరఖాస్తు ఫారమ్‌లో అన్ని వివరాలు సరిగ్గా ఉండాలి. ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయడానికి చివరి తేదీ 31 జూలైతో ముగిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత %ఖ=% ఫైల్ చేయడానికి పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబర్ 31 వరకు జరిమానాతో ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉన్నవారికి రూ.1,000, వార్షికాదాయం రూ.5,000 కంటే ఎక్కువ ఉన్నవారికి జరిమానా విధిస్తారు.ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేసిన తర్వాత మీరు ఐటీఆర్ ఇ-వెరిఫికేషన్‌ను పొందడం అవసరం. ఇ-ధృవీకరణ ప్రక్రియ పూర్తి కాకపోతే మీ ఐటీఆర్ చెల్లదు. అంటే మీరు రెండు సార్లు ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే వాపసు అందుకునే అవకాశం ఉండదు. ఐటీఆర్ వాపసు మీకు ఇంకా జారీ చేయబడలేదు. ఐటీఆర్ ఫైల్ చేసి చాలా కాలం గడిచినట్లయితే, అనేక కారణాల వల్ల దాని డబ్బు నిలిచిపోవచ్చు. అయితే ముందు మీరు మీ స్థితిని తనిఖీ చేయాలి.

వాపసు రాకపోవడానికి కారణాలు ఏమిటి ?

మీ బ్యాంక్ ఖాతాకు సంబంధించిన మొత్తం సమాచారం సరిగ్గా ఉండాలి. అలాగే ఇది ముందుగా ధృవీకరించబడాలి. ఖాతా ముందుగా ధృవీకరించబడకపోతే, మీరు వాపసు పొందలేరని గుర్తించుకోండి. ఇది కాకుండా మీ పాన్ కార్డ్‌ని బ్యాంక్‌తో లింక్ చేయడం కూడా ఎంతో అవసరం. బ్యాంకు ఖాతాతో పాన్ వివరాలు సరిపోలాలని ఆదాయపు పన్ను శాఖ చెబుతోంది. అలాగే ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ కూడా సరిపోలాలి.

# క్రీడలు

## కరణ్ అజేయ సెంచరీ



### విదర్భ రెండో ఇన్నింగ్స్ 249/4

నాగ్‌పూర్: విదర్భ స్టార్ బ్యాటర్ కరణ్ నాయర్.. దేశవాళీలో దుమ్మురేపుతున్నాడు. ప్రత్యర్థి జట్లను చీల్చిచెండాడుతూ శతక జోరు కొనసాగిస్తున్నాడు. కేరళతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్లో కరణ్ నాయర్(280 బంతుల్లో 132 నాటౌట్, 10ఫోర్లు, 2సిక్స్‌లు) అజేయ సెంచరీతో కదంతొక్కాడు. దీంతో ఈ సీజన్‌లో ఓవరాల్‌గా తొమ్మిదో సెంచరీ ఖాతాలో వేసుకున్న నాయర్‌కు రంజీల్లో ఇది నాలుగోది కావడం విశేషం. నాయర్ సెంచరీతో విదర్భ నాలుగో రోజు శనివారం ఆట ముగిసే సరికి రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 249 పరుగులు చేసింది. 7 పరుగులకే ఓపెనర్లు పార్థ్ రేఖాడే(1), ధృవ్ షోరే(5) వికెట్లు కోల్పోయిన విదర్భను దానిశ్ మలెవార్(73), నాయర్ ఆదుకున్నారు.

వీరిద్దరు కేరళ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ కీలక ఇన్నింగ్స్ ఆడారు. ముఖ్యంగా మంచి ఫామ్‌మీదున్న నాయర్ తన ఇన్నింగ్స్‌లో 10ఫో ర్లు, రెండు భారీ సిక్స్‌లతో అలరించాడు. చంద్రన్ బౌలింగ్‌లో మలెవార్ ఔట్ కావడంతో మూడో వికెట్‌కు 187పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. చేతిలో ఆరు వికెట్లు ఉన్న విదర్భ ప్రస్తుతం 286 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతున్నది. నిదీశ్, సక్సేనా, ఆదిత్య, అక్షయ్ ఒక్కో వికెట్ తీశారు. ఆదివారం ఆటకు చివరి రోజు.

## కివీస్ కాస్కో.. నేడు భారత్ ఆఖరి లీగ్ పోరు





### గ్రూపులో టాప్ లక్ష్యంగా బరిలోకి చాంపియన్స్ ట్రోఫీ

ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. మెగాటోర్నీలో ఓటమి ఎరుగని భారత్, న్యూజిలాండ్ ఆదివారం దుబాయ్‌లో తలపడబోతున్నాయి. వరుస విజయాలతో జోరు మీదున్న ఇరు జట్లు అదే ఊపులో గ్రూపులో అగ్రస్థానం దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నాయి. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌పై విజయాలతో టీమ్‌ఇండియా జోరుమీదుంటే..కివీస్ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతున్నది. స్పిన్ సమరంగా భావిస్తున్న మ్యాచ్‌లో ఎవరిది పైచేయి అనేది ఆసక్తికరంగా మారింది. కీలకమైన సెమీస్‌కు ముందు తుది కూర్పుపై ఈ మ్యాచ్ ద్వారా రెండు జట్లు అంచనాకు వచ్చే అవకాశముంది. రెండు అత్యుత్తమ జట్ల మధ్య పోరు అభిమానులను అలరించడం ఖాయంగా కనిపిస్తున్నది. దాయాది పాకిస్థాన్‌పై సూపర్ సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ..కివీస్‌తో పోరు ద్వారా వన్డేల్లో 300వ మ్యాచ్ ఆడబోతున్నాడు.

దుబాయ్: క్రికెట్ అభిమానులను ఆదివారం అలరించనుంది. చాంపియన్స్ ట్రోఫీలో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ ముఖాముఖి పోరుకు సిద్ధమయ్యాయి. వరుస విజయాలతో మంచి జోరుమీదున్న ఈ రెండు జట్లు తమదైన వ్యూహాలతో బరిలోకి దిగబోతున్నాయి. రోజు తేడాతో జరిగే కీలకమైన సెమీఫైనల్ పోరుకు ముందు తమ అస్త్రశస్త్రాలను పరిశీలించుకునేందుకు ఈ మ్యాచ్‌ను వాడుకోనున్నారు.

ముఖ్యంగా స్పిన్‌కు సహకరిస్తున్న దుబాయ్ పిచ్‌పై రెండు జట్లకు చెందిన స్పిన్నర్లు%ొ%బ్యాటర్లను ఇబ్బందులు పెట్టే అవకాశముంది. ఇటీవలి కాలంలో టీమ్‌ఇండియాకు న్యూజిలాండ్ కొరకరాని కొయ్యగా మారింది. మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్‌ను భారత్‌లోనే ఓడించిన కివీస్ దీటైన సవాలు విసురుతున్నది. బలబలాల పరంగా సమవుజ్జీలుగా కనిపిస్తున్న టీమ్‌ఇండియా, కివీస్ మధ్య పోరు అభిమానులకు పసందైన విందు అందించనుంది. ఇదిలా ఉంటే దుబాయ్‌లో తమ మ్యాచ్‌లు ఆడుతున్న టీమ్‌ఇండియా ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడింది.

కోహ్లీపైనే కండ్లు:ద.. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపైనే అందరి కండ్లు ఉన్నాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై సూపర్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చిన కోహ్లీ..కివీస్‌తో పోరులోనూ అదరగొట్టాలని అభిమానులు ఆశిస్తున్నారు. తనదైన రోజున ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని కోహ్లీ పరుగుల వరద పారించడంలో ముందుంటాడు. పాక్‌తో మ్యాచ్‌లోనే ఇది రుజువైంది. అప్పటి వరకు ఫామ్‌లేమితో ఇబ్బందిపడ్డ కోహ్లీ..అఫ్రిదీ, రవూఫ్, నసిమ్‌షాను సమర్థంగా ఎదుర్కొంటూ పరుగులు కొల్లగొట్టాడు. కివీస్ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయంగా 300వ వన్డే ఆడబోతున్న కోహ్లీకి ఇది ప్రత్యేకం కానుంది. ఇదిలా ఉంటే కీలకమైన సెమీస్ మ్యాచ్‌కు ముందు టీమ్‌ఇండియా పలువురు ప్లేయర్లకు విశ్రాంతినిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కెప్టెన్ రోహిత్‌శర్మ, సీనియర్ పేసర్ షమీని తప్పిస్తే..రిషబ్ పంత్, అర్ష్‌దీప్‌సింగ్ తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్ స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి చాన్స్ దొరకవచ్చు. ఇదే జరిగితే తుది జట్టు ఎంపిక ఆసక్తికరంగా మారవచ్చు.

కివీస్ జోరు..కీలకమైన చాంపియన్స్ ట్రోఫీకి ముందు నుంచి కివీస్ తమదైన జోరు కనబరుస్తున్నది. ముక్కోణపు సిరీస్ గెలిచిన కివీస్ అదే ఊపులో చాంపియన్స్ ట్రోఫీలో అదరగొడుతున్నది. తమ తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌కు చెక్ పెట్టిన కివీస్..మలి పోరులో బంగ్లా దంచేశారు. టీమ్‌ఇండియాతో పోరులో కివీస్ స్పిన్నర్లు సాంట్నర్, బ్రాస్‌వెల్ కీలకం కానున్నారు. రచిన్ రవీంద్ర, యంగ్, లాథమ్, కాన్వే ఫామ్‌లో ఉండటం జట్టుకు కలిసిరానుంది.

300 కివీస్‌తో మ్యాచ్ ద్వారా కోహ్లీ 300వ అంతర్జాతీయ వన్డేల మైలురాయిని చేరుకోనున్నాడు.

జట్ల అంచనా:భారత్: రోహిత్(కెప్టెన్), గిల్, కోహ్లీ, అయ్యర్, పంత్, హార్దిక్, జడేజా, సుందర్, రానా, కుల్దీప్/వరుణ్, షమీ/అర్ష్‌దీప్.

న్యూజిలాండ్: కాన్వే, రవీంద్ర, విలియమ్సన్, మిచెల్, లాథమ్, ఫిలిప్స్, బ్రాస్‌వెల్, సాంట్నర్, జెమీసన్, హెన్రీ, రూర్కీ.

సత్యమేవ జయతే



# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం

**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాదినం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్య్రం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.



ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబలైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్ని, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



'భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది' అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

'ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చోనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం'
('ఉరితాడు' ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ూ%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

'చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేవ్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది'
('చాలా ఒకట్లుండేవి' ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేవ్రాలు%ూ% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.